www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక


VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | శనివారం 24, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 239 | పేజీలు: 08 | వెల: 5/-

## గణతంత్ర దినోత్సవ వేళ బాంబు బెదిరింపులు

### యూపి, గుజరాత్‌లో స్కూళ్లకు బెదిరింపు కాల్స్

**న్యూఢిల్లీ,జనవరి23(వార్త వేదిక సూర్య):** గణతంత్ర దినోత్సవానికి ముందు దేశ వ్యాప్తంగా భద్రతా దళాలు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉత్తర్ ప్రదేశ్ నొయిడాలోని శివనాడార్ పాఠశాల సహా గుజరాత్ అహ్మదాబాద్‌లోని సెయింట్ కబీర్, సెయింట్ జేవియార్ పాఠశాలలకు బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. ఈ విషయమై వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ముమ్మర తనిఖీలు చేపట్టారు. పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో పాటు సెలవు ప్రకటించి విద్యార్థులను ఇంటికి పంపించారు. పాఠశాలల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లు క్షుణ్ణంగా గాలింపు చర్యలు చేపట్టాయి.




# వ్యవసాయం ఓ విజ్ఞానం

- జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్.. జై అనుసంధాన్
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు
- సూర్యాపేటలో పలు కర్యక్రమాలకు హాజరు




**సూర్యాపేట,జనవరి23(వార్త వేదిక సూర్య):** 'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్‌గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు, అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని సందర్శించి లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్,

మిగతా 2లో..



- రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు

# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

**న్యూఢిల్లీ,జనవరి23 (వార్త వేదిక సూర్య):** ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు

మిగతా 2లో..



## మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు

- ఒక్కరోజులోనే ఐదువేలు పెరిగిన రేటు

**న్యూఢిల్లీ,జనవరి23(వార్త వేదిక సూర్య):** తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పెరిగింది. రోజురోజుకూ కొత్త గరిష్టాలకు ధరలు ఎగబాకుతున్నాయి. గ్రీన్‌లాండ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారిన వేళ తగ్గుముఖం పట్టిన పసిడి ధర మళ్లీ పైకెగిసింది. డెన్మార్క్ అధీనంలోని ద్వీపాన్ని బలప్రయోగం ద్వారా స్వాధీనం చేసుకోబోమని ట్రంప్ ప్రకటించడంతో.. గురువారం బంగారంలో లాభాల స్వీకరణ కనిపించింది. అయితే, అది ఒక్క రోజుకే పరిమితమైంది. ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలు మోహరించడంతో మరోసారి అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి మదుపర్లు బంగారం వైపు పెట్టుబడులను మళ్లిస్తున్నారు. బంగారానికి పెరిగిన డిమాండ్ కారణంగా మళ్లీ దీని ధర పెరిగింది.

మిగతా 2లో..

## అమెరికా మరో సంచలన నిర్ణయం

- డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదులుగుతున్నట్లు ప్రకటన

**వాషింగ్టన్,జనవరి23(వార్త వేదిక సూర్య):** అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అనేక విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వో నుంచి అధికారికంగా వైదొలిగింది. రెండోసారి




బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అగ్రరాజ్యం తన నిర్ణయాన్ని ప్రకటించడం

మిగతా 2లో..

## సరస్వతీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

- బాసర, వర్గల్‌లో జోరుగా అక్షరాభ్యాసాలు
- ప్రత్యేక పూజలు చేపట్టిన భక్తులు



**నిర్మల్,జనవరి23(వార్త వేదిక సూర్య):** దేశవ్యాప్తంగా వసంత పంచమి వేడుకలను భక్తులు ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్య, జ్ఞానం, వాక్చాతుర్యానికి దేవతగా పరిగణించే సరస్వతి దేవికి అంకితం చేయబడింది. జ్ఞానం, విద్య, కళలలో విజయం కోరుతూ ప్రజలు సరస్వతి దేవిని పూజిస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సృజనాత్మక రంగాలలో ఉన్నవారికి చాలా ముఖ్యమైనది. మారుతున్న ఋతువుల ప్రారంభం, వసంతకాలం ఆగమనాన్ని సూచిస్తుంది. వసంత పంచమి నాడు సరస్వతి దేవిని భక్తగా పూజించడం వల్ల చదువుపై దృష్టి పెట్టడానికి, జీవితంలో సానుకూల మార్పులు వస్తాయని నమ్ముతారు. దీంతో పలు ఆలయాల్లో ముఖ్యంగా

మిగతా 2లో..

## సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా..

- లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు
- లీకులను ఎవ్వరూ నమ్మకండన్న కెటిఆర్

**హైదరాబాద్,జనవరి23(వార్త వేదిక సూర్య):** లీకులను ఎవరూ నమ్మొద్దు.. ఇది లీకు వీరుల ప్రభుత్వమని కెటిఆర్ ఎద్దేవా చేశారు. లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తున్నారని సెటైర్లు గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు.

మిగతా 2లో..



# రేవంత్.. ఇదిగో నీ సింగరేణి అవినీతి చిట్టా!

- 540 కోట్ల ఈ- టెండర్‌ను కావలసిన వారికి కట్టబెట్టారు
- 67 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ లో 480 కోట్లకు కావలసిన కంపెనీకి
- 500 కోట్లు అదనంగా చెల్లింపులు
- సింగరేణి దాదాపు 200 కోట్లు అదనంగా చెల్లించాలి
- రామగుండంలో నీ సోలార్ పవర్ స్కామ్
- రామగుండంలోనీ సోలార్ పవర్ స్కామ్
- రేవంత్ రెడ్డి బావమరిది కోసమే సింగరేణిలో భారీ కుంభకోణాలు
- రేవంత్ రెడ్డి.. నీకు నిజాయితీ ఉంటే నీ బావమరిది సృజన్ రెడ్డిపై సిట్ వేయి
- తెలంగాణ సిరుల గని సింగరేణి నేడు సృజన్ గని గా మారింది
- భయపెట్టి నిబంధనలు మార్చి కోట్లాది రూపాయల స్కాం



- సైట్ విజిట్ విధానం తప్పయితే ప్రకాశం గని టెండర్ ని కూడా రద్దు చేయాలి
- ఆరు ఓబి కాంట్రాక్టర్లను వెంటనే రద్దు చేయాలి
- రేవంత్ రెడ్డి.. నీకు ధైర్యం ఉంటే వీడియో బయట పెట్టు
- బీఆర్‌ఎస్ బయట పెడితేనే ఢిల్లీలో ఎమర్జెన్సీ మీటింగ్
- సింగరేణిలో మరో భారీ అవినీతిని బట్టబయలు చేసిన మాజీ మంత్రి హరీష్‌రావు

**హైదరాబాద్,జనవరి23(వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డి అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునేందుకే రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ సీనియర్ నేత హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై, సింగరేణిలో జరుగుతున్న అవినీతి పూర్తి ఆధారాలతో బయటపెట్టారు. ఈరోజు రాష్ట్రంలో సిట్ అంటే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం కాదు.. స్క్రిప్టెడ్ ఇన్వెస్టిగేషన్ టీంగా మారింది. వరుసగా మీడియాకు లీకులు ఇస్తున్నారు. ఆ లీకులకు ఆధారాలు ఏమిటి? మీడియా సంస్థలు కూడా నిజంగానే జరుగుతున్నట్టు ఆ లీకులను ప్రసారం చేస్తున్నాయి. వాస్తవ పరిస్థితులు వేరు. ఇస్తున్న లీకులు వేరు. మొన్న నేను ఇన్వెస్టిగేషన్ కి వెళ్ళినప్పుడు కూడా నాపైన ఇలాంటి దుష్ప్రచారం చేశారు. వాస్తవానికి జరిగింది వేరు. బయట లీకులు ఇస్తూ ప్రచారం చేయించిన స్క్రిప్ట్ వేరు. ఒకరకంగా ఇది రాజ్యాంగం మీద దాడి. వ్యక్తిత్వ హననం అవుతుంది. ఈ లీకులకు బాధ్యత వహించాలి? లీకులు

మిగతా 2లో..

## రేవంత్ రెడ్డికి పౌరుషం లేదు...

# చేవ చచ్చి పోయింది

- బిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా చేసినా వాళ్లపై చర్యలు తీసుకోవడం లేదంటే ఆయనకు చేతగావడం లేదు
- కేసీఆర్ ఫ్యామిలీని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేనేలేదు
- ముడుపులు దండుకునేందుకు విచారణ పేరుతో సాగదీతలు
- ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి ఆధారాలన్నీ ఉన్నాయి
- పోలీసులే విచారణ సందర్భంగా నాకు ఆధారాలు, సాక్షాలు చూపారు
- అయినా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- మంది కొంపలు ముంచిన కేటీఆర్ వ్యక్తిత్వ హననం గురించి మాట్లాడటమా?
- నాడు కేటీఆర్ చేసిన అరాచకాలు గుర్తుకొస్తే మా రక్తం మరుగుతోంది
- కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేయించినందుకు పిలిచారా?
- లేక ఆయన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని చెప్పడానికి పిలిచారా?
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు



**కరీంనగర్:** ఫోన్ ట్యాపింగ్‌తో పాటు అనేక అవినీతి, అక్రమాలు, అరాచకాలకు పాల్పడినప్పటికీ కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేనేలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పౌరుషం లేదని, చేతులు ముడుచుకుని కూర్చున్న అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఢిల్లీకి ముడుపులు కోసమే ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో సాగదీస్తున్నారని అన్నారు. విచారణ పేరుతో హడావుడి చేసినప్పుడల్లా ఫాంహౌజ్ నుండి ఏఐసీసీకి ముడుపులు వెళుతున్నాయని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి అన్ని ఆధారాలు, సాక్షాలు పోలీసుల వద్ద ఉన్నాయని, తనను విచారణకు పిలిచిన సమయంలో ఆ ఆధారాలను, సాక్షాలను సైతం చూపించారని తెలిపారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు తేలిందన్నారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని

మిగతా 2లో..




## సింగరేణి టెండర్లపై విచారణ జరపండి

- 2014 నుంచి నేటి వరకు అన్నింటిపైనా విచారణ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎంపి చామల లేఖ

**న్యూఢిల్లీ,జనవరి23(వార్త వేదిక సూర్య):** సింగరేణిలో 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని టెండర్లపై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో తలెత్తిన వివాదంపై తక్షణమే

మిగతా 2లో..

# జనగణనకు కేంద్రం రంగం సిద్ధం

- 33 ప్రశ్నలతో వివరాల సేకరణ
- గెజిట్ విడుదల చేసిన సర్కార్

**న్యూఢిల్లీ,జనవరి23(వార్త వేదిక సూర్య):** దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది. కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెలపాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ కనెక్షన్ వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. ఇంటి యజమాని ఎస్సీ, ఎస్టీ, ఇతర ఏ వర్గానికి చెందిన వారో అనే వివరాలు తప్పక నమోదు చేయాల్సి ఉంటుంది.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

(మొదటి పేజీ తరువాయి)

కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క – సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

## సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా..

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికారులు
చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నించానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపారు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. ఈ విచారణలో తాను తప్ప మరే రావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

## సరస్వతీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి)

అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలోని బాసర,వర్గల్, ఓయూ క్యాంపస్ తదితర సరస్వతీ ఆలయాల్లో విద్యార్థుల సందడి కనిపించింది. అక్షరాభ్యాసాలకు చిన్నారులు తరలివచ్చారు. నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాసర పుణ్యక్షేత్రం. భక్తుల తో కిక్కిరిసిపోయింది. వసంత పంచమి సందర్భంగా అమ్మవార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచే ప్రత్యేక అక్షరాభ్యాసం, కుంకుమార్చన పూజలు మొదలయ్యాయి. వేకువ జామునుంచే భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్ధరాత్రి నుంచి చదువుల తల్లి దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. చిన్నారుల అక్షర శ్రీకార పూజలు.. గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు కొనసాగాయి. వసంత పంచమిని పిల్లలకు పాఠశాల విద్య ప్రారంభించడానికి శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజున చిన్న పిల్లలకు మొదటిసారి రాయడం నేర్పించడం లేదా విద్యకు సంబంధించిన ఏదైనా కొత్త అడుగు వేయడం శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజున పేద పిల్లలకు పుస్తకాలు, నోట్‌బుక్‌లు లేదా పెన్నులు దానం చేయడం కూడా పుణ్యప్రదంగా పరిగణిస్తారు. ఈ క్రమంలో అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున అక్షరాభ్యాసాలు సాగాయి.

## సింగరేణి టెండర్లపై విచారణ జరపండి

(మొదటి పేజీ తరువాయి)

స్పందించి ఇద్దరు సభ్యులతో కూడిన బృందాన్ని విచారణకు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కేవలం నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దు అంశానికే ఈ విచారణను పరిమితం చేయొద్దని కోరారు. సింగరేణిలో గడిచిన పదేళ్లలో జరిగిన అన్ని టెండర్లు, అధికారిక ప్రక్రియలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను బలంగా నమ్ముతున్నానని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో 2014వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు జరిగిన అన్నిటెండర్లు, కాంట్రాక్టులు, అధికారిక నిర్ణయాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోపాటు, ప్రస్తుతం కొనసాగుతున్న టెండర్ ప్రక్రియలను కూడా ఈ విచారణ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. సింగరేణి సంస్థ ప్రయోజనాలను కాపాడే దిశగా, గత పదేళ్లుగా టెండర్ల కేటాయింపుల్లో ఏవైనా అవకతవకలు జరిగి ఉంటే, వాటిని తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. సింగరేణి లాంటి ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రంగ సంస్థలో పారదర్శకత, ప్రజాహితాన్ని కాపాడటం అత్యంత అవసరమని చెప్పుకొచ్చారు. కిషన్‌రెడ్డి వెంటనే స్పందించి 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్ల ప్రక్రియలను ఈ ఉన్నత స్థాయి విచారణ బృందం పరిధిలోకి తీసుకురావాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

## మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ విపణిలో బంగారం ధర ఔన్సు 5 వేల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం 4,945 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి పసిడి రూ.1,59,954 పలుకుతోంది. గురువారంతో పోలిస్తే ఒక్క రోజులోనే పసిడి రూ.5వేలు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1.41 లక్షలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్సు 98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3.25 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# రేవంత్.. ఇదిగో నీ సింగరేణి అవినీతి చిట్టా!

మొదటి పేజీ తరువాయి..

చేసిన వాళ్ళ పరిస్థితి ఏమిటి అనేది వాళ్ళు ఆలోచించుకోవాలి కదా? మీడియాను కూడా నేను దయచేసి ప్రార్థిస్తున్నా.. లీకులను మీరు యథా విధంగా ప్రసారం చేస్తున్నారు. వాటిని క్రాస్ చెక్ చేసుకోవాలి.

90 శాతం లీకులు సత్యదూరం. మాకు మీడియాతో బాగుండడం అలవాటు. డిఫమేషన్ వేస్తే బాగోదు. వేస్తే ఎవరి మీద వేయాలి? పత్రిక మీద, టీవీ ఛానల్ మీద వేయాలి. అది వేయలేము. ఈరోజు కేటీఆర్ విషయంలో కూడా మీరు పదే పదే దుష్ప్రచారాన్ని, తప్పుడు లీకులను ప్రసారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లీకు వార్తల విషయంలో చిల్లర రాజకీయాలు, డ్రామాలు చేస్తోంది. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది రేవంత్ రెడ్డి పిరికితనానికి నిదర్శనం. చాతకాని వాళ్ళు చేసే పనేది. రేవంత్ రెడ్డి నీకు ధైర్యం ఉంటే వీడియో బయట పెట్టు. దమ్ముంటే నువ్విచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయి.

రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి దగ్గర ఈ విషయం అంతా ప్రారంభమైంది. ఆధారాలతో సహా రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి బాగోతం బయటపెట్టినందుకే ఈ తతంగమంతా ప్రారంభమైంది. తెలంగాణలో ఒక మాట ఉండేది. తెలంగాణ సిరుల గని సింగరేణి అని. నేటి మాట ఏమిటంటే సింగరేణి సృజన్ గనిగా మారిపోయింది. తెలంగాణ సిరుల గని సింగరేణి అయితే నేడు సింగరేణి సృజన్ గని. ఇదీ రేవంత్ పాలనలో జరుగుతోంది.

ఒక మంత్రి తన సోదరుని కంపెనీకి సైట్ విసిట్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని, ఆ మంత్రి ఏకంగా ప్రభుత్వంలో భాగస్వామి అయ్యుండి, మా కంపెనీకి సైటు విజిట్ సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వరు అని అధికారికి ఉత్తరం రాశాడు. ఈ వాటాల పంచాయతీ కాంగ్రెస్ పార్టీకి ఉరితాడుగా మారింది. సిట్ పేరు మీద రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ ప్రారంభించారు.

ఇదొక మైన్ బ్లాక్ కుంభకోణం కాదు. ఇది చాలా పెద్ద కుంభకోణం. బావమరిది సృజన్ రెడ్డి కోసం చేసిన ఈ కుంభకోణం దేశం మొత్తం చర్చనీయాంశంగా మారింది. మొదటిసారి ఢిల్లీలో కోల్ మినిస్ట్రీ ఎమర్జెన్సీ మీటింగ్ పెట్టింది. ఇది ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడు జరగలేదు.. రేవంత్ రెడ్డి చేసిన ఈ బొగ్గు కుంభకోణం వల్ల తెలంగాణ ప్రతిష్ట దెబ్బతిన్నది. కోల్ స్కాం ఎట్లా అయితే యూపీఏ ప్రభుత్వ పతనానికి దారితీసిందో, నేటి ఈ బొగ్గు కుంభకోణంతో కాంగ్రెస్ పతనానికి బీజం పడింది. యూపీఏ ప్రభుత్వంలో కోల్ స్కాం 1,50,000 కోట్ల స్కాం. అది మొత్తం దేశాన్ని కుదిపేసింది. ఈ గండం గట్టేక్కేందుకు, ప్రజల దృష్టి మళ్లించేందుకు బీజేపీతో కుమ్మక్కై ఈ సిట్ల డ్రామా చేస్తున్నాడు. ఈ డ్రామాలో భాగంగా మొన్న నాకు, నేడు కేటీఆర్ కి సిట్ నోటీసులు ఇచ్చి ఇబ్బంది పెడుతున్నాడు.

మొన్న నన్ను పిలిచిన నాడు, ఇదే తెలంగాణ భవన్లో కేటీఆర్ ప్రెస్ మీట్ పెట్టి సృజన్ రెడ్డి బాగోతాలను ఆధారాలతో సహా బయట పెట్టారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డి బాగోతం ఆధారాలతో సహా బయటపెట్టినందుకే కేటీఆర్‌కి నోటీసులు ఇచ్చారు. అట్ల భయపడేది ఉంటే మేము తెలంగాణ ఉద్యమాలు చేసేవాళ్లం కాదు. ప్రాణాలకు తెగించి పోరాడిన నాయకత్వం బీఆర్ఎస్ నాయకత్వం.

ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న బొగ్గు స్కాం పార్ట్ 2.. సింగరేణిలో సోలార్ పవర్ స్కాం. 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ లో పెద్ద కుంభకోణం జరిగింది. మూడు వేరువేరు సైట్లలో సోలార్ పవర్ ప్లాంట్లను పెట్టేది ఉంటే తమ అనువాయులకు కట్టబెట్టడానికి, పోటీ తగ్గించడానికి ఎమ్మెస్ఎంఈలు పాల్గొనకుండా ఉండేందుకు మూడు సైట్లు కలిపి 107 మెగావాట్లతో సింగిల్ టెండర్ పిలిచారు..

ఇందులో ఎమ్మెస్ఎంఎల్ఈలు పాల్గొనకుండా, పారిశ్రామికవేత్తలు పాల్గొనకుండా సోలార్ పవర్ ప్లాంట్ ని ఎత్తుకపోవడానికి సైట్ విజిట్ సర్టిఫికెట్ అనే కండిషన్ పెట్టారు. వారు అనుకున్న వారికి 250 కోట్ల రూపాయలు అదనంగా వచ్చే విధంగా ఈ టెండర్లను కట్టబెట్టారు. ఈ టెండర్ను గిల్టీ పవర్ లిమిటెడ్ అనే కంపెనీకి అప్పచెప్పారు. దేశవ్యాప్తంగా సోలార్ పవర్ పై టెండర్లు కొనసాగుతున్నాయి. ఒక మెగావాట్ సోలార్ ఉత్పత్తి చేయడానికి మూడున్నర కోట్లు అవుతుంది.

పైగా భూమి కూడా సోలార్ కంపెనీలదే ఉంటుంది.

ఇక్కడ సింగరేణి భూమిలో సోలార్ ప్లాంట్లు పెట్టి సోలార్ పవర్ ఉత్పత్తి చేసినందుకు ఒక మెగావాటుకు 5 కోట్ల 4 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి ఆ కాంట్రాక్టర్కు చెల్లించబోతున్నది. 540 కోట్ల ఈ టెండర్ను వారికి కావాల్సినవారికి కట్టబెట్టారు. సింగరేణి దాదాపు 200 కోట్లు అదనంగా చెల్లించాలి. నీ సోలార్ పవర్ స్కామ్ రామగుండంలో జరిగింది.

### నెంబర్ 3 సోలార్ పవర్ స్కాం.. 67 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్.

దాదాపు ఏడు కోట్లకు ఒక మెగావాటు సోలార్ పవర్ ఉత్పత్తికి ఈ ప్లాంట్ ను కట్టపెట్టారు.. నేషనల్ ఆవరేజ్ కంటే ఇది డబల్ కాస్ట్. 480 కోట్లకు వారికి కావలసిన కంపెనీకి కట్టబెట్టారు. ఈ కంపెనీకి కూడా సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనలు మార్చడం, తమ అనువాయులకు కట్టబెట్టడం. అక్కడో 250 కోట్లు ఇక్కడ 250 కోట్లు నేరుగా చేతులు మారాయి. 500 కోట్లు అదనంగా చెల్లింపులు జరిగాయి.

రేపు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొత్తగూడెంలో సింగరేణి హెడ్ ఆఫీస్ కి వెళ్లి రివ్యూ చేస్తున్నారు అని మాకు సమాచారం ఉంది. కిషన్ రెడ్డి రెండేళ్లు బొగ్గు మంత్రిగా ఉన్నా కూడా, ఇప్పటిదాకా పట్టించుకోలేదు. బీఆర్ఎస్ బయట పెడితేనే ఢిల్లీలో ఎమర్జెన్సీ మీటింగ్ అయింది. ఢిల్లీ కిషన్ రెడ్డి గల్లీకి వచ్చి కొత్తగూడెంలో సింగరేణిపై మీటింగ్ పెడుతున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గారికి ఈ కుంభకోణంపై నేను విచారణ జరపాలని డిటైల్డ్ లెటర్ రాస్తున్నాను..

మూడోది సింగరేణిలో ఎక్స్ ప్లోజింగ్ స్కాం. జిలెటిన్ స్టిక్స్ వాడతారు. సింగరేణిలో ఎక్స్ ప్లోజింగ్ కోసం. ఆ జిలెటిన్ స్టిక్స్ కొనుగోలులో 30% రేటు అదనంగా పెట్టి కొనాలని ఒత్తిడి తెచ్చారు. జీవీ రెడ్డి అనే ఒక డైరెక్టర్ 30% ఎక్కువ రేటుకు కొనడానికి నిరాకరిస్తే, ఒత్తిడి చేస్తే చివరికి రాజీనామా చేసి వెళ్లిపోయాడు. తర్వాత ఇంకో డైరెక్టర్ వికే శ్రీనివాస్. ఆయన కూడా నిన్న సంతకం పెట్టను అని నిరాకరిస్తే ఆయనను డైరెక్టర్ నుంచి జీయం పదవికి రివర్స్ చేశారు. ఇలా బెదిరించి భయపెట్టి నిబంధనలు మార్చి కోట్లాది రూపాయల స్కాంకు తెరదీస్తున్నారు..

ప్రకాశం ఖని స్కాం 4 .

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫీల్డ్ విజిట్ సర్టిఫికెట్ అనేది పెట్టడం వల్లనే ఈ స్కాం బయటపడింది. ఇక్కడ కూడా సైట్ విజిట్ సర్టిఫికెట్ పెట్టి టెండర్ ని పిలిచారు. ఫిబ్రవరి రెండో తారీఖు లాస్ట్ డేట్ ఉంది. ఇక్కడ కూడా రింగు చేస్తున్నారు. మరి సైట్ విజిట్ విధానం తప్పయితే ప్రకాశం గని టెండర్ ని కూడా రద్దు చేయాలి. 1044 కోట్లతో సైట్ విసిట్ సర్టిఫికెట్ పెట్టి ఈ టెండర్ ని కూడా పిలిచారు కాబట్టి ప్రకాశం గని టెండర్ ని కూడా తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

శ్రీరాంపూర్ ఓబీ,మరో స్కామ్. స్కాం నెంబర్ 5

శ్రీరాంపూర్ లో ఓబి 600 కోట్ల వర్క్ టెండర్ పిలిచారు. టెక్నికల్ బిడ్ ఓపెన్ చేసి ఫైనాన్షియల్ బిడ్డు కోసం ఏడుసార్లు డేట్ ఇచ్చి వాయిదా వేశారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డి చెప్పుడు ఫైనాన్షియల్ బిడ్డును వాయిదా వేయడం ఇలా ఏడుసార్లు జరిగింది. హైదరాబాద్ హోటల్లో ముఖ్యమంత్రి బావమరిది సృజన రెడ్డి సెటిల్మెంట్లు కుదరకపోవడం వల్ల ఏడుసార్లు వాయిదా వేశారు.

ఎందుకు శ్రీరాంపూర్ ఓబీ టెండర్ ఏడుసార్లు వాయిదా పడ్డదో కిషన్ రెడ్డి విచారణ చేపట్టాలి. ఇది కూడా సైట్ విజిట్ సర్టిఫికెట్ తోనే టెండర్లను ఖరారు చేస్తున్నారు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినంక మొత్తం సైట్ విసిట్ సర్టిఫికెట్ తో 6 ఓబి కాంట్రాక్టర్లకు టెండర్లు పిలిచారు. ఈ ఆరు ఓబి కాంట్రాక్టర్లను వెంటనే రద్దు చేయాలి. సైట్ విజిట్ సర్టిఫికెట్తో టెండర్లను పిలిచిన ప్రతి టెండర్ ను రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

జైపూర్ లో సింగరేణి కడుతున్న థర్మల్ పవర్ ప్లాంట్ లో కూడా అవకుతవకలు జరిగాయి. వాటి మీద కూడా త్వరలో సమాచారం బయట పెడతాం. వాటి మీద కూడా కిషన్ రెడ్డి విచారణ జరిపించాలి. రేవంత్ రెడ్డి.. నీకు నిజాయితీ ఉంటే నీ బావమరిది సృజన్ రెడ్డిపై సిట్ వెయ్యి. సింగరేణి కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

బీజేపీ కిషన్ రెడ్డిని ఒకటే అడుగుతున్నాను కాంగ్రెస్ బీజేపీ మధ్య ఫెవికాల్ బంధం లేకపోతే, ఇప్పటివరకు పిలిచిన అన్ని టెండర్లు రద్దు చేయాలని, పూర్తి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. విచారణ సిట్టింగ్ జడ్జితో జరుపుతారో, సిబిఐతో జరుపుతారో మీ ఇష్టం. అన్ని విషయాలు బయటకు తేవాలని డిమాండ్ చేస్తున్నాం.

## వ్యవసాయం ఓ విజ్ఞానం

(మొదటి పేజీ తరువాయి)



జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటా నన్నారు. హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమెరికా మరో సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గమనార్హం. కొవిడ్ మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలుచేయడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందని అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం తెలిపింది. ఇకపై డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా నుంచి వచ్చే అన్నిరకాల నిధులు నిలిపివేస్తున్నామని.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని అన్ని కార్యాలయాల నుంచి యూఎస్ సిబ్బందిని వెనక్కి పిలిపించినట్లు వెల్లడించింది. ఈ సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా తప్పుకుంటున్నట్లు తెలిపింది. అయితే ఇకనుంచి పరిమిత పరిధి మేరకు డబ్ల్యూహెచ్‌వోతో కలిసి పనిచేయనున్నట్లు యూఎస్ ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అయితే డబ్ల్యూహెచ్‌వో నుంచి అగ్రరాజ్యం వైదొలిగే సమయానికి అమెరికా దానికి 260 మిలియన్ డాలర్ల (రూ.2,382 కోట్లు) బకాయిలను చెల్లించాల్సి ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదికలు వెల్లడించాయి. ఈ విషయంపై డబ్ల్యూహెచ్‌వో అధికారులు మాట్లాడుతూ.. సంస్థ నుంచి తప్పుకుంటున్నట్లు అమెరికా వెల్లడించగానే సరిపోదని.. సంస్థకు బకాయిపడిన 260 మిలియన్ డాలర్లను చెల్లించేవరకు డబ్ల్యూహెచ్‌వో నుంచి యూఎస్ ఉపసంహరణ పూర్తి కాదన్నారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెల్లించాల్సిన బకాయిలపై అమెరికా అధికారిక వర్గాలు స్పందిస్తూ.. సంస్థ నుంచి వైదొలగడానికి ముందు బకాయిలను పూర్తిగా చెల్లించాలనే చట్టబద్ధమైన నియమమేమీ లేదన్నారు. దీంతో ఇక్కడ ఘర్షణ తప్పేట్లు లేదు.

## చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

**ఆధారాలు, రికార్డుల ఆధారంగా కెటిఆర్ విచారణ**

**సిట్ చీఫ్ సజ్జన్నార్ వెల్లడి**

హైదరాబాద్,జనవరి23(వార్త వేదిక సూర్య): మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందని పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డికి పౌరుషం లేదు... చేవ చచ్చి పోయింది

మొదటి పేజీ తరువాయి..

ప్రశ్నించారు. కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ పై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతోపాటు కేటీఆర్ అరాచకాలను వివరిస్తూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఏమన్నారంటే...

ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ టీవీ సీరియల్ ను మించి ఆది అంతం లేకుండా కొనసాగుతూనే ఉంది. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోతున్నారు. సిట్ అధికారులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదు. ప్రభుత్వంలో కొందరు పెద్దలు ఆదేశాలకు అనుగుణంగానే విచారణ చేస్తున్నారు. నిజానికి సిట్ అధికారులు సమర్థులు, నిజాయితీపరులు. కానీ వాళ్లపై ప్రభుత్వం జులుం ప్రదర్శిస్తోంది. ఆ పెద్దలు ఎవరిని పిలవమని అడిగితే వాళ్లనే పిలిచి విచారణ చేస్తున్నారు.

నేనడుగుతున్నా.. కేటీఆర్ ను ఎందుకు విచారణకు పిలిచారు? ఆయన ఫోన్ ట్యాపింగ్ చేయించినందుకు పిలిచారా? లేక ఆయన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని చెప్పడానికి పిలిచారా? సిరిసిల్ల కేంద్రంగా వార్ రూంను ఏర్పాటు చేసి ఫోన్ ట్యాపింగ్ చేశారని నేను చాలా సార్లు చెప్పిన. యువరాజు కేటీఆర్ ఆడిందే ఆటగా ఫోన్ ట్యాపింగ్ చేయించి పాలనను కొనసాగించారు.

బ్రిటీష్ పాలన తరహాలో పాలన చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్ల లావాదేవీలు జరిగాయి. రియల్ ఎస్టేట్ బిల్డర్లు, వ్యాపారులను, సినీ నటులను బెదిరించి కోట్లు దండుకున్నారు. బెదిరించి బీఆర్ఎస్ పార్టీకి ఎలక్ట్రోరల్ బాండ్స్ కొనుగోలు చేయించారు. నా ఫోన్లను, ప్రస్తుత సీఎం, మంత్రుల ఫోన్లతోపాటు జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. కేసీఆర్ కుటుంబమే ఇదంతా చేసింది. అసలు కారకులైన వాళ్లను సాక్షిగా పిలిచి విచారణ పేరుతో వాంగ్మూలం నమోదు చేయడమేంటి?

రెండేళ్ల విచారణలో సిట్ సాధించిందేమిటి? ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్ట్ చేశారా? ఎన్ని ఆస్తులు జప్తు చేశారు? ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు?... స్వయంగా కేసీఆర్ కూతురే తన ఫోన్ ట్యాప్ చేశారని చెప్పారు. మాజీమంత్రి హరీష్ రావు ఆ టైంలో ఏడాదిపాటు ఫోన్ కూడా వాడలేదు. ఇన్ని సాక్షాలు, ఆధారాలున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? కేసీఆర్ పాలనలో సామాన్యులు మొదలు భిక్షాటన చేసే వ్యక్తులు కూడా ఫోన్ ఉన్నా వాట్సప్ కాల్‌లో తప్ప నార్మల్ కాల్ మాట్లాడలేని పరిస్థితి తీసుకొచ్చారు. ఇంత దారుణానికి దొంగలను పిలిచి 'మీ ఫోన్ ట్యాప్ చేశారా?'అని విచారణకు పిలవడం ఏంది? అసలు కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో టైం పాస్ విచారణ చేస్తున్నారు. సిట్ అధికారులు మంచి అధికారులు. వాళ్లకు స్వేచ్ఛనిచ్చి విచారణ జరిగేలా చూడాలి. అట్లా కాకుండా ప్రభుత్వ వ్యవహారశైలికి విసిగిపోయి సిట్ నుండి తప్పుకునే ప్రమాదముంది.

నన్ను సిట్ విచారణకు పిలిచి 6 నెలలైంది. మావోయిస్టు జాబితాలో నా నెంబర్ ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని పోలీసులే చెప్పారు. ఆధారాలు కూడా నాకు చూపించారు. అంతెందుకు సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయనే చెప్పారు కదా? సీఎం స్థాయి వ్యక్తి ఆధారాల్లేకుండా మాట్లాడరు కదా? అయినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు? ఇదంతా డ్రామా.

విచారణకు పిలిచినప్పుడల్లా ఏఐసీసీకి ఎక్కువ ముడుపులు అందుతున్నాయోమో. ఏఐసీసీకి, ఫాంహౌజ్‌కు మధ్య పూర్తి డీల్ కుదరకపోవడంతోనే విచారణ పేరుతో డ్రామాలాడుతున్నారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తే చర్యలు తీసుకోకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంది? వాళ్లు ఎవరికి చెప్పుకోవాలి?

ఇకనైనా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే అరెస్టుల పర్వం కొనసాగించండి. తప్పు చేసిన రాజకీయ నాయకులను, అధికారులను అరెస్ట్ చేయండి. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల ప్రజలకు నమ్మకం ఏర్పడతది. లోపాయికారీ ఒప్పందాలతో డ్రామాలు చేస్తే నమ్మేంతటి పిచ్చోళ్లు ఎవరూ లేరు.

మళ్లీ చెబుతున్నా...కేసీఆర్ కుటుంబ అవినీతి, అరాచకాలపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. ఇయాళ కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ దొంగ. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ చేయించింది కేటీఆరే. ఆ దొంగే నీతులు చెబితే నమ్మే పరిస్థితుల్లో నేను లేను.

మంది కొంపలు ముంచి వ్యక్తిత్వ హననం గురించి మాట్లాడతారా? కేటీఆర్ చేసిన అరాచకాలు ఇంకా మా కళ్ల ముందు కన్పిస్తున్నాయి. ఈ సర్కార్ కు చేతగాదు. బీజేపీని ఆశీర్వదించి అధికారం అప్పగిస్తే కేసీఆర్ కుటుంబానికి చుక్కలు చూపేవాళ్లం. దారుణాలు, అక్రుత్యాలు చేసే వాళ్లకు సొసైటీలో ఏ విధమైన గుణపాఠం చెప్పేవాళ్లమో చూపేవాళ్లం. ఈ ముఖ్యమంత్రికి దమ్ము లేదు. చేతగాదు.

కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే ఆలోచనే లేదు. కాంప్రమైజ్ పొలిటిక్స్ మాత్రమే చేస్తున్నరు. అసలు రేవంత్ రెడ్డికి పౌరుషమే లేదు. డ్రోన్ ఎగరేశారని అరెస్ట్ చేసి, బిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా చేసినా వాళ్లపై చర్యలు తీసుకోవడం లేదంటే, ఆయనకు చేతగావడం లేదు. మా రక్తం మరుగుతోంది. మా కార్యకర్తలపై అడుగడుగునా లాఠీఛార్జ్ చేసి కేసులు వేధించిన ద్రుశ్యాలు మా కళ్లముందు కన్పిస్తున్నాయి. మేం అధికారంలోకి వచ్చి ఉంటే ఒక్కో లాఠీ దెబ్బకు ఒక్కో గుణపాఠం చెప్పేవాళ్లం.ఫోన్ ట్యాపింగ్ చేసి దేశ భద్రత కోసమేనని చెప్పడానికి సిగ్గు లేదా? మావోయిస్టు జాబితాలో రేవంత్ రెడ్డితోపాటు నా పేరు, జడ్జీల పేర్లు పెట్టారు. మీ అక్రమ దందా కోసం సినిమా నటులను, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేర్లు పెడతారా? దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే ఫోన్ ట్యాపింగ్ పేరుతో జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసి ఇంకా సిగ్గు లేకుండా దేశ భద్రత అని తప్పించుకోవాలని చూస్తున్నారా? కేటీఆర్ ఇచ్చిన స్టేట్ మెంట్ ను వాంగ్మూలం గా భావించి పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము రేవంత్ రెడ్డి సర్కార్ కు లేదు. సాక్షాత్తు సీఎంను పట్టుకుని ఎడమ చేతి చెప్పుతో కొట్టాలని ఉందని అంటున్నా, కాంగ్రెసోళ్లకు పౌరుషం లేదు. అధికారం ఉంది కదా..అని కోట్లు దండుకోవడంపై దృష్టి పెట్టారు.

ఫోన్ ట్యాపింగ్ సహా కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడం మాకు చేతగాదని, అసమర్థులమని, చేవ చచ్చినోళ్లమని కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుని సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాస్తే అప్పుడు కేంద్రం చర్యలు తీసుకునేందుకు సిద్ధం.








## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నూతన విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. అక్షరభ్యాసం శాస్త్రోక్తంగా పురోహితులచేత చిన్నారుల విద్యార్థులచే చేయించి ఆశీర్వచనం చేశారు. పదోతరగతి విద్యార్థులు తల్లిదండ్రులకు పాద పూజ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు, పాఠశాల ప్రిన్సిపల్ విశ్వనాథం ,డైరెక్టర్ వంగూరి స్వాతి, ఉపాధ్యాయులు పాషా ,నవీన్, సంధ్య రాణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల వస్త్రాల తయారీ నూలుకు పూజలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వస్త్రాలు రూపొందించటానికి గాను దేవాలయంలో శుక్రవారం యారన్‌కు ప్రత్యేక పూజలు చేశారు. చేనేత మగ్గంపై లక్ష్మీనరసింహ స్వామి లక్ష్మీదేవికి పట్టు వస్త్రాలు పట్టు దోతి శాలువా తయారీ ప్రక్రియలు



చేయనున్నారు . ఈ కార్యక్రమంలో పద్మశాలి మహా జన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, ఉపాధ్యక్షులు భోగ నరసింహ,అంకం మురళి , ప్రధాన కార్యదర్శి భారత బాలరత్నం, ప్రతినిధులు గుండు పాండు, గంజి అంజయ్య, సంగెం చంద్రయ్య ,కర్నాటి అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## డోన్ బోస్కో హైస్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**రామన్నపేట, జనవరి 08(వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండల కేంద్రంలోని డోన్ బోస్కో హైస్కూల్ లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను కరస్పాండెంట్ పిజివి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండితుల చేత శాస్త్రోక్తకంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. సరస్వతి దేవికి అర్చనలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏడి పి జనార్ధన్ రావు, పేరెంట్స్, స్కూల్ టీచర్స్ అనిల్ కుమార్, నవీన్ కుమార్,




సయ్యద్ ఖదీర్ ,హీన, విజయలక్ష్మి, హిరన్మయి, మత్స్యగిరి, సుజాత, శ్రీకాంత్ ,జోజప్ప, సునీత, వెంకట్ కాంబ్లే, మహాలక్ష్మి, సుమ ,జువేరియా, మాధవి, విజయ్ కుమార్, శ్రీలత, అశ్విని ,రేష్మ , వెంకన్న, లింగస్వామి, శ్రీరామ్, నర్సయ్య,లక్ష్మి , సబిత , అండాలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి గురుకులలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ఈనెల 25 వరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలి

### ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష రెస్పాన్స్ సుధాకర్

**మహేశ్వరం, జనవరి 08(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రం గురుకులా లో బిసి ఎస్సీ ఎస్టీ సీట్ల భర్తీకి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల గడువు జనవరి 25 వరకు గడువు పొడిగించారు బీసీ గురుకులల్లో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మహేశ్వరం లో ఉన్నటువంటి బిసి గురుకుల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల రాజేంద్రనగర్ తలకొండపల్లి ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అదే




విధంగా ఆరో తరగతి నుంచి 9వ తరగతి వరకు గురుకులల్లో ఖాళీ సీట్లు భర్తీకి కూడా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు అర్హత పరీక్ష ఆధారంగా విద్యార్థులకు ఎంపిక జరుగుతుందని అన్నారు అర్హత కలిగిన బీసీ. ఎస్సీ. ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్, తెలిపారు.

# మహాలక్ష్మి ధర్మశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

### - శ్రీ లక్ష్మి గణపతి హోమం

### పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 08(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి ధర్మశాలలో ధర్మశాల కమిటీ చైర్మన్ మంచి కంటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి గణపతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హోమములో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు, ధర్మశాల కమిటీ సభ్యులు, మహిళలు. వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. ధర్మ శాల చైర్మన్ ఎమ్మెల్యేను పట్టు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం ఎంతో వైభవంగా వీరాజిల్లిన ధర్మశాలకు



పూర్వవైభవాన్ని తీసుకొస్తామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ వ్యాపార, ఇతర పనుల నిమిత్తం భువనగిరి కేంద్రానికి వచ్చే వ్యాపారులకు ప్రజలకు ఆశ్రయం కల్పించిన ధర్మశాల గత పాలకులు పట్టించుకోకపోవడంతో క్షీణ దశకు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ధర్మశాల భవనాన్ని, మహాలక్ష్మి ఆలయాన్ని నిర్మిస్తామన్నారు. ధర్మశాల కమిటీ ఆ దిశగా ఎప్పటికప్పుడు ప్రయత్నం చేస్తూ ప్రభుత్వ సహకారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కు పెన్నులు పంపిణీ చేశారు. వసంత పంచమి వేడుకలకు విచ్చేసిన, గ్రంథాలయ జిల్లా చైర్మన్ ఆఫీస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోతన ప్రమోద్ కుమార్, టిపిసిసి మాజీ నెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కూర వెంకటేష్, మాజీ అధ్యక్షులు కుక్కదూగు సోమయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజు, వర్తకులకు ధర్మశాల కమిటీ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

# చేనేత కార్మికుల రిలే నిరాహార దీక్ష విరమింపచేసిన చేనేత జౌళి శాఖ ఏ.డి శ్రీనివాస్

**వలిగొండ, జనవరి 08(వార్త వేదిక సూర్య):** వలిగొండ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా చేనేత కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని జిల్లా చేనేత జౌళి శాఖ ఏ.డి శ్రీనివాస్ సందర్శించారు.

చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు జిల్లా నందయ్య మాట్లాడుతూ.. వలిగొండ మండలంలో 150 మంది చేనేత కార్మికులకు 1 కోటి 8 లక్షల నాలుగు వేల రూపాయలు రుణమాఫీ , 315 చేనేత కార్మికులకు నేతన్న పొదుపు 8 నెలలుగా పెండింగ్లో ఉన్నాయని వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు ఆరోగ్య భీమా అందించాలని, వర్క్ షెడ్ల ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఏడి శ్రీనివాస్ మాట్లాడుతూ రుణమాఫీ కి సంబంధించి రెండు మూడు రోజుల్లో




నిధులు విడుదలవుతాయని చెక్కులు అందజేస్తామని హామీ ఇచ్చారు. నేతన్న పొదుపు, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని తెలియజేశారు.

ఏడి శ్రీనివాస్ హామీ మేరకు చేనేత కార్మికులు రిలే నిరాహార దీక్షను విరమించారు.

ఏడి శ్రీనివాస్ స్థానిక ఎమ్మార్వో దశరథ కార్మికులకు నిమ్మరసం అందజేసి దీక్ష విరమింప చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం గౌరవ అధ్యక్షుడు సాయి యాదగిరి , పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు , కార్మిక సంఘం అధ్యక్షులు జిల్లా నరేందర్ ,మార్కండేయ అసోసియేషన్ అధ్యక్షులు మిరియాల భాస్కర్ , మరియు వలిగొండ పట్టణ చేనేత కార్మికులు, గంజి నారాయణ, దొంత శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పరక్రం దివస్

**రామన్నపేట,జనవరి 08(వార్త వేదిక సూర్య):**
పరాక్రమ దివస్ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట చరిత్ర విభాగం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ గొప్ప దేశభక్తుడని, దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. భారత జాతీయ కాంగ్రెస్ కు రెండుసార్లు అధ్యక్షులుగా నియమించబడినప్పటికీ ఆ తర్వాత ఆజాద్ హింద్ ఫౌజును స్థాపించి బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగరవేసిన వీరుడని కొనియాడారు. చరిత్ర విభాగాధిపతి డాక్టర్ డి.కిషన్ మాట్లాడుతూ బ్రిటిష్ వలస సామ్రాజ్య విధానాన్ని నిరసిస్తూ తన ఐసిఎస్ పదవికి రాజీనామా చేసి ఆజాద్ హింద్ ఫౌజును స్థాపించి బ్రిటిష్ సామ్రాజ్య పునాదుల్ని పెకలించడానికి ప్రయత్నం చేసిన గొప్ప దేశభక్తుడని అన్నారు. అంతేకాకుండా రెండో ప్రపంచ




యుద్ధం సందర్భంగా జర్మనీ ఛాన్సలర్ అడాల్ఫ్ హిట్లర్ ని కలిసి భారత దేశ విముక్తికి ఆ దేశ మద్దతు కోరిన ఏకైక భారతీయుడని తెలియజేశారు.

సిద్ధాంత పరంగా గాంధీజీతో విభేదించినప్పటికీ ఆజాద్ హింద్ ఫౌజ్ రేడియో ద్వారా తన ప్రసంగంలో మహాత్మా గాంధీని మొట్టమొదటిసారిగా జాతిపితగా ప్రస్తావించాడని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.చిన్నబాబు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మి నీలిమ, అధ్యాపకులు డాక్టర్ జి. సునీత, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ఎం. అనిత, డాక్టర్ పి. బ్రహ్మం, డాక్టర్ రాచమళ్ళ శ్రీను, టి. శ్రీనివాస్, అమరేందర్, నరేష్, ఆంజనేయులు, రవి, రాధిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# ఫ్యూచర్, ఈసిటీ, ఓఆర్ఆర్‌తో మారుతున్న ముఖచిత్రం

- ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- క్షేత్రస్థాయిలో పథకాలపై కాంగ్రెస్ నేతలు ప్రచారం చేయాలి కె.ఎల్.ఆర్

**మహేశ్వరం, జనవరి 08(వార్త వేదిక సూర్య):** తుక్కుగూడ, మంకాల్ డివిజన్ నాయకులతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, భేటీ అయ్యారు. ఫ్యూచర్ సిటీ, ఈసిటీ రాకతో శరవేగంగా తుక్కుగూడ, మంకాల్ డివిజన్లు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. ఓఆర్ఆర్ అందుబాటులో ఉండటం వల్ల విల్లాలు, నివాస సముదాయాలు విపరీతంగా పెరిగాయని... అందుకు తగ్గట్లు మౌలిక వసతుల ఏర్పాటుకు స్థానిక నాయకులు కృషి చేయాలని సూచించారు.

### ఎన్నికలకు సిద్ధం కావాలి: లక్ష్మారెడ్డి,

డివిజన్ల వారీగా రిజర్వేషన్లు ఏమొచ్చినా.నిలబడే అభ్యర్థులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉండాలని కిచ్చెన్నగారు తెలిపారు.

జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకత్వం పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ సహా అనేక సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరాయని లక్ష్మారెడ్డి తెలిపారు.

విపక్షాల రాద్ధాంతం తిప్పికొట్టండి- సోషల్ మీడియా వారియర్స్ కు కేఎల్ఆర్ , సూచన

రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా... బీజేపీ/ బిఆర్ఎస్ ఒక్కటై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. వారి కుట్రలు, ఎన్నికల ఎత్తుగడలను చిత్తు చేయాలని సోషల్ మీడియా వారియర్స్ కు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, చెప్పారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాళు ,, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### - ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** గత 40 ఏళ్లుగా వైద్య, వృత్తిలో ఉండి పేద ప్రజలకు అండగా నిలుస్తున్న తేజ నర్సింగ్ హోమ్ శ్యామల హాస్పిటల్స్ నిర్వాహకులు నల్ల సురేష్ రెడ్డి ,డాక్టర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు పనితీరు పట్ల తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు మోత్కూరులో శ్యామల హాస్పిటల్ నూతన బ్రాంచ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ హాస్పిటల్ లో పేద ప్రజలకు డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు కేవలం 5 రూపాయలు అందించడం అభినందనీయమన్నారు. ఎంత పెద్ద సమస్య నైనా (కార్పొరేట్ స్థాయిలో ఉన్నప్పటికీ) తక్కువ ఖర్చులతో (50% )కు అందిస్తామని పేర్కొనడం పేద ప్రజలకు జీవం పోసినట్లేనని అన్నారు.శ్యామల హాస్పిటల్ బ్రాంచిలకు ఏలాంటి సమస్యలు ఉన్న తాను అన్ని విధాలుగా సంపూర్ణ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామల హాస్పిటల్ గ్రూప్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ హెల్త్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి తెలంగాణాలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అతి తక్కువ ఖర్చు తో వైద్య సేవలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఏలూరి కృష్ణ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మెన్ గుర్రం లక్ష్మి నర్సింహ్మా రెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి ఆవిలిమల్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ




అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్, వివిధ పార్టీ నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, పోచం సోమయ్య, బొల్లు యాదగిరి, పోలినేని స్వామి నాయుడు, బయ్యని రాజు,నగేష్,మధు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుంది


**తుక్కుగూడ సీనియర్ బిజెపి పార్టీ యువ నాయకుడు జాపాల సుధాకర్**

**మహేశ్వరం, జనవరి 08(వార్త వేదిక సూర్య):** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని తుక్కుగూడ సీనియర్ బిజెపి పార్టీ యువ నాయకుడు జాపాల సుధాకర్ అన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని తుక్కుగూడ బిజెపి పార్టీ సీనియర్ యువ నాయకుడు జాపాల సుధాకర్ అన్నారు. గురువారం రిపబ్లిక్ డే సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు 15వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. దేశ రక్షణ కోసం ప్రతి పౌరుడు నడుం కట్టాలని ఆయన కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. విద్యార్థులకు నా సహకారం ఎప్పుడూ ఉంటుందని సుధాకర్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ వసంత పంచమి శుభాకాంక్షలు

**నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి శుభాకాంక్షలు**

**మహేశ్వరం, జనవరి 08(వార్త వేదిక సూర్య):** శంషాబాద్ జోన్ రావిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొలువైన సరస్వతి దేవిని దర్శించుకున్న తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, ఆలయంలో శ్రీనివాస్ శర్మ చే సరస్వతి దేవి



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు లింగం ఆంజనేయులు ముదిరాజు, సరస్వతి ఫౌండేషన్ సభ్యులు భాస్కర్ రాజు,ఎరుకల మోహన్ గౌడ్, వసంత పంచమి సందర్భంగా పాఠశాలల్లోని అక్షరాభ్యాసం కోసం వచ్చిన తల్లిదండ్రులు చిన్నారులతో పాఠశాల మైదానం అంతా పండగ వాతావరణం నెలకుంది

## రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్‌కు స్వాగతం పలికిన భాజపా నాయకులు

**మోత్కూరు, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవంలో భాగంగా శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రానికి వెళ్తూ మార్గమధ్యలో మోత్కూరులో రాజ్యసభసభ్యులు ,ఓబీసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్



, మాజీ ఎంపీ బూర నర్సయ్య లు కాసేపు ఆగారు. ఈ సందర్భంగా భాజపా పట్టణ శాఖ ఆధ్వర్యంలో లక్ష్మణ్, నర్సయ్యలకు స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాజపా పట్టణ అధ్యక్షురాలు. చాడ మంజుల రెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, పోచం సోమయ్య, ఎడ్ల రాము,పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్, మరాఠి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జినుకల దశరథ, స్థానిక నాయకులు చేకూరి మల్లేశం బద్ద మహేందర్‌రెడ్డి వంగాల శ్రీనివాస్ బీసు మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం..

**మోత్కూరు, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో విద్యార్థులకు రైట్ టూ ఓటు పై శుక్రవారం నాడు రెవిన్యూ అధికారులు అవగాహన కల్పించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణ ఓటేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి. జ్యోతి, ఎంపీడీవో బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు




దేవినేని అరవిందరాయుడు, ఆర్.ఐ. సుమన్, ఏ.ఎస్.ఓ. కృష్ణ ఉపాధ్యాయులు తొర్ర ఉప్పలయ్య ,మర్రి జయశ్రీ , రాంప్రసాద్, రామకృష్ణ వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు

**మోత్కూరు, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎం. పరశురాములు అన్నారు. శుక్రవారం నాడు ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాలను అనుసరించి కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుండి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న దృష్ట్యా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థుల భవిష్యత్ కోసం వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్పొరేటుకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గత సెప్టెంబర్ మాసం నుండే ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కళాశాలలో అనుభవం నైపుణ్యం గల లెక్చరర్లు కళాశాలలో సేవలందిస్తున్నట్లు ఆయన వివరించారు. అనంతరం కళాశాలలో అందుతున్న సేవల విషయమై స్టూడెంట్ కౌన్సిలర్ సిహెచ్ లింగస్వామి సీనియర్ లెక్చరర్లు కాడారు నరసింహారెడ్డి, ఎం మల్లికార్జున్ బి నర్సింహ్మా సిహెచ్ అంజయ్య డి మంజుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగాలల్లో స్థిరపడిన ఐదుగురు పూర్వ విద్యార్థులు వారి తల్లిదండ్రులను సన్మానించారు.. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు కాంబోజు మహేందర్ మోత్కూరు జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ ఉప్పలయ్య బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఆత్మకూరు (ఎం), జనవరి 23 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కూరేళ్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఎరుకల మణెమ్మ అకాల మరణం చెందారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ భాషాబోయిన ఉప్పలయ్య యాదవ్ 5000 రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్ యాదవ్ బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ వార్డ్ మెంబర్లు భాషబోయిన పాండు యాదవ్ కన్నెబోయిన అంజయ్య వడ్లకొండ ధనలక్ష్మి నరసింహ కొంపెల్లి స్వప్న నాగరాజు కోరుకొప్పుల మహేష్ తుమ్మల గూడెం యాదయ్య నాయకులు మోతే యాదిరెడ్డి సుదగాని మల్లేష్ గుండ బాలాజీ ఉప్పల మచ్చగిరి బాషబోయిన యాద మల్లయ్య మారుపాక పరశురాములు బుర్ర జాంగిర్ జిట్టా నాగరాజు గడ్డం నాగేష్ ఉప్పల నవీన్ నార్కట్పల్లి మత్స్యగిరి ఆవనగంటి రాజు కొంపెల్లి నరసింహ నార్కట్పల్లి ఐలయ్య నార్కట్పల్లి నరసయ్య భాషబోయిన యాదయ్య ఎరుకల సోమయ్య జిల్లపెలి వెంకటేష్ కూరెళ్ళ మణికుమార్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని మత్స్యగిరి నాయకులు కందుల సంతోష్ కుమార్ సుధగాని శ్రీహరి బూరుగు శంకరయ్య కన్నెబోయిన శంకరయ్య ఎరుకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిభా పూలే బి సి గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రిన్సిపల్ సిహెచ్ చంద్రకళ**





**మహేశ్వరం, జనవరి 08(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్టం బి సి సంక్షేమశాఖ మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి సీట్ల భర్తీతో పాటు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల ఖాళీ సీట్ల భర్తీ చేయుటకు బి సి, ఎస్సి ఎ ఎస్టీ విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఉమ్మడి ప్రవేశ పరీక్షకు సంబంధించిన దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తున్నట్టు మహాత్మా జ్యోతిభాపూలే బి సి గురుకుల మహేశ్వరంగేట్ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ చంద్రకళ,ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హతపరీక్ష ఆధారంగా విద్యార్థుల సీట్ల ఎంపిక జరుగుతుందని అన్నారు. కావున అర్హత కలిగిన బి సి, ఎస్సి ఎ ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు తమ పాఠశాల లో స్వంత భవనంతో పాటు అనుభవజ్ఞులైన ఉపధ్యాయ బృందంచే నాణ్యమైన బోధన, ఆహ్లాదకరమైన పరిసరాలు భోజనశాల, రుచికరమైన పౌష్టికహారం,శుద్ధమైన త్రాగునీటి సదుపాయం, గ్రంథాలయం, క్రీడాస్థలం, సకల సౌఖర్యాలతో వసతిగృహం విద్యార్థులకు డిజిటల్ తరగతులు ప్రభుత్వ మెను ప్రకారం సమతుల్య పౌష్టికాహారం యూనిఫామ్ తో పాటు విద్యార్థుల వ్యక్తిగత అవసరాల నిమిత్తం కాస్మోటిక్ చార్జీలు మరియు నిరంతర సి సి కెమెరాల పర్యవేక్షణతో పాటు విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందే అన్ని సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులాలలో మీ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయగలరని తెలుపుతూ

అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని ఎం జె పి గురుకుల మహేశ్వరం గేట్ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ చంద్రకళ, తెలిపారు.

## ప్రలోభాలకు గురిచేసి, పార్టీలను విచ్చిన్నం చేసే బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలి

**బొల్లు యాదగిరి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**

**మోత్కూరు, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** ప్రలోభాలకు గురిచేసి పార్టీలను విచ్చినం చేసే బీజేపీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు.



శుక్రవారం నాడు మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో సీపీఎం మండల నాయకులు కురిమేటి యాదయ్య అధ్యక్షతన గ్రామశాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రలోభాలకు గురిచేసి, పార్టీలను విచ్చినం చేసి మున్సిపల్ ఎన్నికల్లో లబ్ది పొందాలనే మతోన్మాద బీజేపీ కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ 12 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం పరిపాలనలో పేద ప్రజలపై పన్నుల భారం మోపడమే కాకుండా వారి జీవనాదారమైన ఉపాధి హామీ చట్టాన్ని కూడా నిర్వీర్యం చేసిందన్నారు. కార్మికులు రక్తాన్ని చిందించి పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాశి, కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ, పేద ప్రజల, కార్మికుల పొట్టకొడుతుందని విమర్శించారు. మతవిద్వేషాలతో ప్రజలను రెచ్చకొట్టి రాజకీయ లబ్ధిపొందాలనే మతోన్మాద బీజేపీ విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు ,చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, బండి రవి, మెతుకు అంజయ్య, కురిమేటి సోమయ్య, మెతుకు సాయిలు, మెతుకు శేఖర్, రాచకొండ నవీన్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.






## రోడ్డుకు మరమ్మతులు చేపట్టిన సర్పంచ్ మంజుల నరసింహ గౌడ్

**ఆత్మకూరు (ఎం),జనవరి 23 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో గల వలిగొండ – తొర్రూర్ రోడ్డు వైపు వెళ్లే బిటి రోడ్డు చాలా గుంతలు పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పల్లెర్ల గ్రామ సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ పల్లెర్ల నుండి వేములకొండ ఎక్స్ రోడ్డు వరకు మొరం మట్టితో గుంతలను పూడ్చి చదును చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్నాక్ అందించడం అభినందనీయం..

**మోత్కూరు, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సాయంత్రం సమయంలో ప్రత్యేక తరగతులు చదువుకుంటున్న10 విద్యార్థులకు శుక్రవారం నాడు ఆ పాఠశాల పదవ తరగతి విద్యార్థి మన్నె సాయి జన్మదినం సందర్భంగా స్నాక్స్ అందించారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్న తనంలోనే సేవా కార్యక్రమాలు అలవాటు చేసుకున్న సాయి"ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్.హెచ్.ఓ.

**మోత్కూరు, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** రోడ్డు భద్రతపై వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మోత్కూరు ఎస్.హెచ్.ఓ. సి.వెంకటేశ్వర్లు కోరారు. ఆర్.వే అలైవ్ క్యాంపెయిన్ 2026 లో భాగంగా శుక్రవారం నాడు సే క్రేడ్ హార్ట్ ఉన్నత పాఠశాల ఆవరణంలో డీసీఎం, ఆ పాఠశాల బస్ డ్రైవర్లతో కలిసి రోడ్డు భద్రత నియమావళిపై అవగాహన




కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై వాహనాలు పెట్టేటప్పుడు సీట్ బెల్ట్ వినియోగించాలని, వాహనాల ఫిట్నెస్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు బాధ్యత ఈతంగా వ్యవహరించి సురక్షితంగా వెళ్లాలన్నారు. ఆర్.వే. అలైవ్ క్యాంపెయిన్ 2026 కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొంపల్లి సతీష్, ఏ ఎస్ ఐ వెంకన్న , వివిధ వాహనాలు డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఐ.రవీంద్రచారి బాధ్యతలు స్వీకరణ

**మోత్కూరు, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండల తహాశీల్దార్ కార్యాలయంలో ఏ .ఆర్.ఐ.గా కాసోజు రవీంద్ర చారి ( రవి చారి) శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటివరకు ఆత్మకూరు (ఏం) జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి ప్రమోషన్ లో భాగంగా మోత్కూరు కు వచ్చారు. ఈ సందర్భంగా రవి విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ఏలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు



## క్రిష్ణవేణి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**రామన్నపేట,జనవరి 08(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి పుట్టిన రోజును పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో పురోహితుల సమక్షంలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ,గౌరీ పూజలు నిర్వహించిన అనంతరం పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె.వి. ఎన్ ఎస్ మణి, ఉపాద్యాయులు రషీద్, మురళి, మల్లేష్, శ్రీనివాస్, అలీం, ఉమారాణి, పూనం, వినోద, లావణ్య, మహాలక్ష్మి, ఫారియా, లక్ష్మీదేవి, శ్రావణి, మాధవి, విజయలక్ష్మి, కరుణ , మమత, శైలజ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## కందుకూరులో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**మహేశ్వరం, జనవరి 08(వార్త వేదిక సూర్య):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కందుకూరు శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందడి శ్రీరామ్ పాల్గొని మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్, త్యాగ ఫలితమే ఈ దేశానికి స్వాతంత్రం వచ్చింది. ఇలా ఎందరో మన మహానుభావులు త్యాగ ఫలితమే ఇప్పుడు మనం పీల్చుకుంటున్న సుభాష్ చంద్రబోస్,జై హింద్ అనే నినాదంతో యువతలో దేశభక్తి స్ఫూర్తి నింపి మీ రక్తాన్ని నాకు ఇవ్వండి దేశానికి స్వాతంత్రం తెస్తాను అని వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపి దేశ స్వాతంత్రకు బాటలు వేశారు అని తెలియజేయడం జరిగింది. యువత అంతా దేశభక్తితో జాతీయ శక్తితో ముందుకు పోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిల్లీ భాను ప్రసాద్,నగర కార్యదర్శి గంగవరం వినయ్, చంటి, వంశీ,మణి , మహేశ్, విశ్వనాథ్, మణి కంట, శివ , కిరణ్, ధరణి, నందకిసోర్ తదితరా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంసద్ క్రీడోత్సవాలలో విజేతలుగా దత్తప్పగూడెం క్రీడాకారులు

**మోత్కూరు, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** క్రీడాకారులలో ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంసద్ క్రీడలు ఎంతో మంది క్రీడాకారులు ఈ క్రీడలపై ఆసక్తి చూపుతున్నారని భాజపా మండల ఉపాధ్యక్షులు



గుంటి సతీష్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల తుంగతుర్తి నియోజకవర్గంలోని వెంపటి గ్రామంలో నిర్వహించిన ఈ క్రీడలకు మండలంలోని దత్తప్పగూడెం క్రీడాకారులు పాల్గొని వాలీబాల్ లో ప్రథమ స్థానం కబడ్డీలో ద్వితీయ స్థానం నిలిచారని పేర్కొన్నారు. ఈ గెలుపొందిన క్రీడాకారులకు ఫిబ్రవరి 5న జిల్లా కేంద్రంలో ప్రధమ బహుమతి 50,000, ద్వితీయ బహుమతి 25,000 రూపాయలు భాజపా రాష్ట్ర నాయకులు అందజేస్తారని తెలిపారు. గెలుపొందిన ధత్తప్ప గూడెం క్రీడకారులను సతీష్ అభినందించి, రానున్న రోజుల్లో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## తుది శ్వాస వరకు సిపిఎంలో కొనసాగుతా...

### సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మెతుకు అంజయ్య


**మోత్కూరు, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** ఈ నెల 22న మోత్కూరులో జరిగిన భాజపా సమావేశానికి తనను ప్రలోభాలను ఆశ చూపడంతోపాటు అయోమయానికి గురిచేసి బీజేపీలో చేరినట్లు ప్రకటించడాన్ని ఖండిస్తున్నానని, సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మెతుకు అంజయ్య శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. తాను గతంలో ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ కూడా ప్రజా ఉద్యమాలలో పాలొన్నానని తెలిపారు. ఉద్యోగ విరమణ తర్వాత పార్టీలో కొనసాగుతూ ప్రజా సమస్యలపై దాదాపు 20 సంవత్సరాలుగా పని చేస్తున్నానని, ప్రస్తుతం కూడా సిపిఎం పార్టీలో జీవితాంతం కొనసాగాలని నిర్ణయించుకున్నానని పేర్కొన్నారు సిపిఎం పట్టణ కమిటీ సభ్యునిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నానని, నాకు బీజేపీతో కానీ ఇతర ఏపార్టీతో ఏలాంటి సంబంధం లేదని తనను బీజేపీలో చేరినట్లుగా ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. అనంతరం సిపిఎం మండల నాయకులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కూమార్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పాల్గొన్నారు.



## ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

### - మున్సిపల్ కమిషనర్

**మోత్కూరు, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరిగేలా ఏలాంటి రాజకీయ ఒత్తిళ్లకు ప్రలోభాలకు లోనూ కాకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కే



సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించే 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి సి, లతో పాటు ఇతర అధికారులకు జిల్లా మాస్టర్ ట్రైనర్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్, జోనల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సూర్యోదయం కంటే ముందుగానే మన అభివృద్ధి ప్రదాత

### - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జనవరి23(వార్త వేదిక సూర్య):** ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే జననేత అభివృద్ధి ప్రదాత దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మార్నింగ్ వాక్ ప్రారంభించి సరిగ్గా 38 సంవత్సరాలు పూర్తి చేసుకొని 39వ సంవత్సరంలోకి అడుగు పెట్టడం జరిగింది. గత 38 సంవత్సరాల నుండి నిర్విరామంగా పలు సార్లు మార్నింగ్ వాక్ చేస్తు ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపారు. దానిలో భాగంగా శుక్రవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఉదయం 05.30 నిమిషాలకు బాంబు ట్రీ పార్క్ మరియు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న పార్కుల్లో పర్యటించి మార్నింగ్ వాక్ చేస్తూ వాకర్స్ దగ్గర పలు సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ ఓపెన్ జిమ్ నందు కొన్ని పరికరాలు విరిగిపోవడం జరిగింది అని, మరికొన్ని వ్యాయాయం చేయకుండా ఉన్నాయని తెలిపారు. అలాగే అభివృద్ధి పనుల పేరిట కొన్ని నెలలు ఇట్టి పార్క్ మూసివేయడం జరిగింది అని, అట్టి విషయాన్ని స్థానిక డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవికుమార్ గారికి తెలియజేయడంతో వారు వెంటనే అట్టి విషయాన్ని సుధీర్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో హడావిడిగా పనులు చేసి రెండు, మూడు రోజులకు మళ్ళీ పార్క్ ప్రారంభం చేయడం జరిగిందని వాకర్స్ గుర్తు చేశారు. పార్కులో అపరిశుభ్రత వాతావరణం నెలకొంది అని. అలాగే యోగ షెడ్డు కూడా పెద్దగా





నిర్మించాలని, కాపాలదారిగా ఒక వాచ్మెన్ కూడా నియమించాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్.ఎం.డీ.ఏ. అధికారులచే మాట్లాడి విరిగిపోయిన జిమ్ పరికరాల స్థానంలో నూతన పరికరాలు ఎర్పాటు చేస్తామని, నూతన వాచ్మెన్ ఎర్పాటు విషయంలో తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యోగ షెడ్డు విషయంలో స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని తెలిపారు. పార్కుల్లో అపరిశుభ్రత వాతావరణం ఉండకుండా చూస్తామని ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్కులు దేశంలో మరెక్కడా లేవని అన్నారు. పార్కులు అభివృద్ధి చేసిన ఘనత మాదే అని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పార్కుల అభివృద్ధి విషయంలో తగు శ్రద్ధ చూపడం లేదని అనంతరం రెండు పార్కుల్లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, ఖైసర్, మధుగౌడ్, సంజయ్, ఆనంద్ రాజ్, గుడాల రాజు, పీ.వీ.రావు, సలీం, శ్రీనివాస్ మరియు బాంబు ట్రీ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ గుప్తా, పతంజలి యోగ అధ్యక్షులు యాదయ్య, సెక్రటరీ గంగం శివశంకర్, యోగ గురువు శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి పలువురు వాకర్స్, యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కాలనీలలో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమం

### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జనవరి 23(వార్త వేదిక సూర్య):** నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల యందు దాదాపు ఒక కోటి యాబై లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాల (నూతన మంచినీటి పైప్ లైన్ పనులకు మరియు యు.జీ.డీ) శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు. దానిలో భాగంగా నర్సింహాస్వామి కాలనీ, మల్లికార్జున హిల్స్, రామాంజనేయ కాలనీ, సహదేవ్ సింగ్ నగర్, ఆనంద్ నగర్ నుంచి ఫతుల్ళ గూడ పోయే దారిలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో చిన్నపాటి వర్షానికి పలు కాలనీలు ముంపునకు గురయ్యేవని ప్రస్తుతం బాక్స్ డ్రైన్స్,ట్రంక్ లైన్స్ నిర్మాణల వల్ల ముంపు సమస్యల నుంచి ప్రజలకు





విముక్తి కలిగించడం జరిగింది అని అన్నారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, సతీశ్ యాదవ్, ఆజాద్, సీతా రాములు, పీ.ఎం.ఆర్.రాజు, శ్యామ్, భాస్కర్ మరియు పలు కాలనీల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు రామ్ చందర్, యాదయ్య, సత్తిరెడ్డి, పాండు, వెంకటరమణ, మధుగౌడ్, నవీన్ రెడ్డి డివిజన్ పరిధిలోని మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని 30 గొర్రెలు మృతి

### ప్రమాదంలో 10 గొర్రెలకు గాయాలు

### ప్రమాదం నుండి బయటపడిన గొర్రెల కాపరి



**మహేశ్వరం జనవరి 23 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం గ్రామానికి చెందిన వంగురి బాలరాజ్ యాదవ్, అనే రైతు ప్రతిరోజు నిత్యం గొర్రెల కాపరిగా పనిచేస్తే కుటుంబాన్ని పోషిస్తాడు ప్రతిరోజు లాగానే గొర్రెలు మేపడానికి వెళ్లి సాయంత్రం బంజరుగడ్డ తండ పరిధిలో ఉన్నటువంటి తన దొడ్డి దగ్గర గొర్రెలను ఉంటాయి సుమారు 200 గొర్రెల వరకు బాలరాజు యాదవ్, దగ్గర ఉంటాయి రోజు మాదిరిగా శుక్రవారం తాను గొర్రెలును మేపడానికి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చే సమయంలో రోడ్డుపై వెళ్తున్న సమయంలో పులిమామిడి నుండి వస్తున్న టిప్పర్ అతివేగంగా వచ్చి వెనకాల నుండి గొర్రెల పైకి దూసుకు వెళ్లడంతో 40 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి సుమారు వీటి



విలువ మూడు నుంచి నాలుగు లక్షల వరకు ఉంటుంది, 30 గొర్రెలు గొర్రెలు అక్కడికక్కడే చనిపోవడంతో రైతు కన్నీటిపర్వత మయ్యాడు అదృష్టశాత్తు బాలురాజు యాదవ్, గొర్రెల కాపరి ప్రమాదాన్ని గమనించి టిప్పర్ ప్రమాదం నుండి తప్పుకున్నాడు సంఘటన స్థలానికి చేరుకున్న మహేశ్వరం పోలీసులు సీఐ వెంకటేశ్వర్లు. ఎస్సై రాఘవేందర్ కానిస్టేబుల్స్ అక్కడికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేసి గొర్రెలు మరణించిన వాటిని గమనించి చనిపోయిన గొర్రెలను పక్కకు తీపించి రోడ్డు క్లియర్ చేసి బాలురాజు యాదవ్, అనే రైతుకు టిప్పర్ ఓనర్ తో మాట్లాడి నష్టపరిహారం వచ్చేలా చూస్తానని తెలియజేశారు. అలాగే టిప్పర్. టిప్పర్ డ్రైవర్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.

# అక్రమ కేసులు అరెస్టులకు భయపడేది లేదు

### - కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, జనవరి 08(వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం బీఆర్ఎస్ భవన్‌కు బయలుదేరిన కార్పొరేటర్ కంది శైలజ ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అక్రమ కేసులు, అక్రమ అరెస్టులకు బీఆర్ఎస్ నాయకులు భయపడబోరని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుసగా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.సిట్ వ్యవహారం స్వతంత్ర



దర్యాప్తు కాదని, ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపులో భాగమేనని విమర్శించారు.

గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు, కార్ రేసు, గొర్రెల స్కామ్ వంటి అంశాలతో ప్రజలను గందరగోళానికి గురిచేసి తర్వాత వాటిని వదిలేశారని అన్నారు.ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ పేరుతో కొత్త అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి రాజకీయ లబ్ధి పొందాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సింగరేణి కుంభకోణాన్ని బయటపెట్టిన కారణంగానే కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావులకు నోటీసులు జారీ చేశారని, ఇలాంటి నోటీసులకు భయపడేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు

# శివరాంపల్లి శిశుమందిర్‌లో వైభవంగా వసంత పంచమి వేడుకలు

### - బాసర కుంకుమతో చిన్నారులకు అక్షరాభ్యాసం

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** సకల విద్యలకు ఆదిదేవత అయిన సరస్వతీ మాత జన్మదినం 'వసంత పంచమి' పురస్కరించుకొని శివరాంపల్లిలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాఘ శుద్ధ పంచమి సందర్భంగా పాఠశాల








ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శనివారం ఉదయం 9:30 గంటలకు సరస్వతీ మాత పూజ మరియు గాయత్రీ యజ్ఞంతో కార్యక్రమం ప్రారంభమైంది. యజ్ఞ గుండం వద్ద ఆచార్యుల వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా హోమం నిర్వహించారు. అనంతరం పాఠశాలలో చేరిన నూతన విద్యార్థులకు "అక్షర శ్రీకార మహోత్సవము" (సామూహిక అక్షరాభ్యాసం) నిర్వహించారు. చదువుల తల్లి నిలయమైన బాసర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కుంకుమను ఈ అక్షరాభ్యాసంలో ఉపయోగించడం విశేషం. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షులు పెండ్యాల చంద్రమోహన్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో వసంత పంచమికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, పిల్లలకు చిన్నతనం నుండే విలువలపై అవగాహన కల్పించడమే శిశుమందిర్ల లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు సదాల చంద్రా రెడ్డి, కార్యదర్శి గొట్టె అనిల్, సమితి సభ్యులు రావిచెట్టి యాది రెడ్డి, పాఠశాల ప్రధానాచార్యులు కావలి శ్రీనివాస్, ఆచార్య బృందం, మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పుప్పాలగూడ మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవానికి పట్లొల్ల కార్తీక్ రెడ్డికి ఆహ్వానం

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** 25 జనవరి 2026, ఆదివారం రోజున మద్యాన్నము పుప్పాలగూడలో నిర్వహించనున్న మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవానికి భారత రాష్ట్ర సమితి పార్టీ యువ నాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్



రెడ్డిని సాదరంగా, సగౌరవంగా ఆహ్వానించారు. కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని నాయకులు కోరారు.

ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, సోషల్ మీడియా కార్యదర్శి సుమనళిని, సీనియర్ నాయకులు మహేందర్, రవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.






## బిఎస్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కేజిల బియ్యం అందజేత

గట్టుప్పల, జనవరి 08(వార్త వేదిక సూర్య):
గట్టుప్పల మండలంలోని అంతంపేట దేవులతండకు చెందిన నేనావత్ సూర్య జాను ఇటీవల అనారోగ్యం తో మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న బిఎస్ఎన్ ఫౌండేషన్ చైర్మన్ బానవత్ సుధాకర్ నాయక్ వారి కుటుంబానికి పరామర్శించి వారికీ అండగా నిలిచి వారి కుటుంబానికి 100 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కరంటోతూ గోవర్ధన్ నాయక్ మాజీ ఓఖుఅ నేనావత్ బంతిలాల్ పెద్దలు తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైంది

గట్టుప్పల,జనవరి 08(వార్త వేదిక సూర్య): ఓటు హక్కు అంత్యంత విలువైందని ఎంపిడిఓ జి.వసంత లక్ష్మి పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వద్ద



ఓటర్లతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సునీత, వెటర్నరీ భారత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాసులు ,బాగం శశిధర్,ఆశావర్కర్లు,అంగన్వాడీ టిచర్లు,గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

గట్టుప్పల, జనవరి 08(వార్త వేదిక సూర్య): గట్టుప్పల మండల కేంద్రం లో వసంత పంచమి పర్వదినం సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో గాయత్రి యజ్ఞం సామూహిక అక్షరాభ్యాసం వేద పండితులు బ్రహ్మశ్రీ మాడా వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాసం



చేయించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంజి రాములు , బావండ్ల శ్రీనివాస్ ,కర్నాటి శ్రీనివాస్ , ఏలె మారయ్య, సంగెపు భాస్కర్, మెట్టు రాముడు, చెరుపల్లి శ్యామ్ ప్రసాద్, గంజి శంకర్ , మెట్టు లక్ష్మణ్ , ప్రధానాచార్యులు,మాతాజీలు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## మేళ్లవాయిలో సిఐటియు సమన్వయ కమిటీ ఎన్నిక

**- కార్మికులకు అండ సిఐటియు జెండా**

నాంపల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య): నల్గొండ జిల్లా నాంపల్లి మండలం మేళ్లవాయి గ్రామంలో సిఐటియు సమన్వయ కమిటీ వేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న జెండా సిఐటియు జెండా అని ఆయన అన్నారు కార్మికులకు ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు



చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మికులు నష్టం చేసే విధంగా చట్టాలను తూట్లు పొడుస్తూ హక్కులను కాలరాస్తూ కార్మిక శ్రమను దోచుకుంటుంది అని ఆయన అన్నారు బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వ సంస్థలు కారు చౌకగా అమ్మాలని చూస్తున్న మోడీ సర్కార్ కార్మికులు ఉద్యమాలతో సమాధానం చెప్తారని ఆయన తెలిపారు నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే చట్టాలను రద్దు చేయాలని లేని పక్షంలో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది ఈ సందర్భంగా నూతన కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ గా కొమ్ము కొండల్, కో కన్వీనర్ గా అమ్మ రోజు రామకృష్ణ చారి, ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొమ్ము లక్ష్మయ్య గ్రామ భవనిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కొమ్ము హరికృష్ణ ఎల్లేష్ రేణుక సాయిలు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ హామీలపై ప్రజల ఆగ్రహం?


**మాటలకే పరిమితమైన ఫీజు కట్టడి**

**చదువు కొనలేని పరిస్థితికి నెట్టబడుతున్న సామాన్యులు**

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):
కార్యక్రమంలో భాగంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పైప్‌లైన్ రోడ్డు బి.ఆర్.సి నుండి సాయి గౌతమ్ కాలనీ వరకు పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులు చిన్నా చితకా, మధ్య తరగతి కుటుంబాలకు తీవ్ర భారంగా మారాయని, పిల్లలకు చదువు చెప్పించలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నామని వాపోయారు. పేద ప్రజల జీవనం రోజు రోజుకూ మరింత కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్కూల్ ఫీజులపై కట్టడి చేస్తామని ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమయ్యాయని, తమను నిండుగా మోసం చేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆటో డ్రైవర్లు తమ జీవన పరిస్థితులు వర్ణనాతీతంగా మారాయని తెలిపారు. చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించడం, ఆటో ఫైనాన్స్‌కు సంబంధించిన ఈఎంఐలు



చెల్లించడం కూడా తీవ్ర కష్టంగా మారిందని మొరపెట్టుకున్నారు. వాన రాక, కరెంట్ పోకడలపై స్పష్టత లేక ప్రజలు నిత్యం



అనిశ్చితిలో జీవిస్తున్నారని తమ వ్యథను వెళ్లబోసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, సోషల్ మీడియా కార్యదర్శి సుమనళిని, మైనారిటీ సీనియర్ నాయకుడు షేక్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్-2లో వసంత పంచమి, నేతాజీ జయంతి వేడుకలు

**నేతాజీ త్యాగస్ఫూర్తి ప్రతి విద్యార్థికి ఆదర్శం : బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్**

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):
బాబుల్ రెడ్డి నగర్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్-2లో మాఘశుద్ధ పంచమి సందర్భంగా వసంత పంచమి అలాగే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ టీచర్లు అనిత, మాధవి ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా చిన్నారులు సరస్వతి దేవికి పూజలు నిర్వహించి, విద్యారంభ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారుల నుండి విద్యా దిశగా మొదటి అడుగులు వేయించడం ద్వారా అంగన్వాడీ కేంద్రాలు సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ, “నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి, త్యాగస్ఫూర్తి ప్రతి తరానికి ఆదర్శం. వారి జీవిత స్ఫూర్తితో పిల్లలు క్రమశిక్షణ, ధైర్యం, దేశభక్తి పెంపొందించుకోవాలి” అని పేర్కొన్నారు. అదేవిధంగా బీజేపీ



రంగారెడ్డి జిల్లా ఐటీసెల్ కన్వీనర్ చేడం వెంకటరమణ గుప్తా చిన్నారులకు పలకలు, బిస్కెట్లు పంపిణీ చేసి వారిని ప్రోత్సహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,“వసంత పంచమి జ్ఞానదేవత సరస్వతి దేవిని ఆరాధించే పవిత్ర పండుగ. ఈ రోజు



చిన్నారుల్లో చదువుపై ఆసక్తి పెరిగేలా ప్రోత్సహించడం అత్యంత అవసరం. విద్యే మనిషికి వెలుగు, సమాజానికి బలం. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు పునాది వేసే కేంద్రాలు” అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మరాజు నరసింహా, సంతోష్ గౌడ్, రమేష్ రెడ్డి , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ ‘ధర్మరక్షణ సభ’ను విజయవంతం చేయండి

**- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్రీధర్ పిలుపు**

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ నగరం ఎదుర్కొంటున్న భద్రతా సవాళ్లు మరియు అక్రమ వలసదారుల సమస్యలపై గళం ఎత్తేందుకు నిర్వహిస్తున్న “చలో బాలాపూర్ - ధర్మరక్షణ సభ”ను విజయవంతం చేయాలని కోరుతూ మైలార్‌దేవ్‌పల్లి బీజేపీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. అడికే జనార్దన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సౌత్ జోన్ కన్వీనర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్‌లో బంగ్లాదేశీయులు, రోహింగ్యాల అక్రమ చొరబాట్లు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇది భవిష్యత్తులో తీవ్ర భద్రతా సవాళ్లకు దారితీస్తుంది. దేశ రక్షణకు కీలకమైన డి ఆర్ డి ఎల్, ఆర్ సి ఎల్ వంటి సంస్థల పరిసరాల్లో అక్రమ కాలనీలు వెలవడం దేశ భద్రతకే ప్రమాదకరమని శ్రీధర్ హెచ్చరించారు.

అక్రమంగా ఆధార్, ఓటర్ కార్డులు పొంది ప్రభుత్వ సంక్షేమ పథకాలను చొరబాటుదారులు దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు.నగరంలో పెరుగుతున్న డ్రగ్స్ నెట్‌వర్క్ మరియు



సామాజిక ఉద్రిక్తతలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సామాజిక శాంతిని, జాతీయ భద్రతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని, బాలాపూర్‌లో జరిగే ధర్మరక్షణ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు జోగి రవి, ధర్మరక్షణ సభ మైలార్‌దేవ్‌పల్లి కన్వీనర్ బొమ్మరాజు నరసింహ, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చేడం



వెంకటరమణ గుప్తా, నాయకులు సంతోష్ గౌడ్, మన్మోహన్ రెడ్డి, నర్సిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉడుత లక్ష్మి, రామారావు, చంద్రశేఖర్, శ్రవణ్ కుమార్, కిరణ్, రామకృష్ణ, అంజనేయులు, ప్రభాకర్, పృథ్వీరాజ్, కిరణ్ సాగర్, రఘునాథ్, రాజ్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, చందు నాయక్, ప్రభావతి, లక్ష్మి, జయంతి ఆండాళ్, అనురాధ, అంజమ్మ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీల అమలు చేతకాకే కేటీఆర్‌పై కుట్రలు..

**ప్రజల దృష్టి మళ్లించడానికే సిట్ డ్రామాలు: పూజారి ప్రవీణ్”**

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):
కేటీఆర్ పై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయడం న్యాయబద్ధమైన విచారణ కాదని, ఇది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్షకు నిదర్శనమని బీఆర్ఎస్ నాయకుడు పూజారి ప్రవీణ్ తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీల అమలును పక్కనపెట్టి, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించకుండా ముందుగా కేటీఆర్ గారిని లక్ష్యంగా చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని ఆయన విమర్శించారు. కేటీఆర్ ఒక వ్యక్తి మాత్రమే కాదని, తెలంగాణ అభివృద్ధికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాచార సాంకేతికం, పారిశ్రామిక రంగం, పెట్టుబడుల విషయంలో తెలంగాణను దేశంలో ముందంజలో నిలిపిన నాయకుడిపై మాధ్యమాల ద్వారా విచారణ నడుపుతూ, ఎంపిక చేసిన విధంగా ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదమని అన్నారు. విచారణకు తమకు ఎలాంటి భయం లేదని, కానీ రాజకీయ కక్షతో జరిగే దర్యాప్తులను మాత్రం తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ? రైతుల రుణమాఫీ హామీ ఏమైంది? మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఎక్కడ?ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయి, తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేటీఆర్ పై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారని ఆరోపించారు.తెలంగాణ ప్రజలు రాజకీయ నాటకాలను నమ్మరని, అభివృద్ధి సాధించిన నాయకులకే గౌరవం ఇస్తారని తెలిపారు. ఎన్ని కుట్రలు చేసినా కేటీఆర్ ని, బీఆర్ఎస్‌ను, తెలంగాణ అభివృద్ధిని ఎవరూ ఆపలేరని



ధీమా వ్యక్తం చేశారు.ప్రత్యేక దర్యాప్తు బృందం కాదు.. సత్యమే గెలుస్తుంది! అన్నారు.



## నేతాజీ నగర్ ఎంపీపీ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):
నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాదేవత సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యాభివృద్ధికి దీవెనలు కోరారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ వసంత పంచమి విద్య, జ్ఞాన, సాంస్కృతిక విలువలకు ప్రతీక అని తెలిపారు. సరస్వతీ దేవి అనుగ్రహంతో విద్యార్థులు ఉత్తమ విద్యాభ్యాసంతో పాటు క్రమశిక్షణ, సద్గుణాలు అలవర్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పుస్తకాలను గౌరవించడం, ఉపాధ్యాయులను ఆదరించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని సూచించారు. అనంతరం విద్యార్థులు భక్తి గీతాలు, పద్యాలు పాడుతూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వసంత పంచమి ప్రాధాన్యతపై ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ఆవరణ ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విద్యపై ఆసక్తి, సాంస్కృతిక చైతన్యం పెంపొందించేలా విజయవంతంగా సాగింది.

## సమ్మక్క సారక్క ఆలయాన్ని దర్శించుకున్న బిఆర్ఎస్ నేతలు

సికింద్రాబాద్ జనవరి 23(వార్త వేదిక సూర్య):
తెలంగాణ రాష్ట్రంలో అంగరంగా వైభవంగా జరిగే సమ్మక్క సారక్క జాతరలో భాగంగా శుక్రవారం బౌద్ధనగర్ డివిజన్ కి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బెజ్జంకి రాజేష్, పాక సాయి కుమార్ పలువురు నేతలతో కలిసి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బెజ్జంకి రాజేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అదేవిధంగా ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం ఉండాలని ఆకాంక్షించారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా

# ఫిబ్రవరి 12 న సార్వత్రిక సమ్మె

### అధికారులకు, యజమానులకు సమ్మె నోటీసులు

**నల్లగొండ, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా పది కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 న సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం సిఐటియు నల్గొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర కు, ఎఫ్ సి ఐ, బేవరేజెస్ హమాలీ గోదాం మేనేజర్లకు సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను



కార్పోరేట్లకు అప్పజెప్పుతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతుందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి గ్రామీణ పేదల జీవనోపాధిని హరించేయాలని చేస్తున్న కుట్రను తిప్పి కొట్టాలని అన్నారు. విద్యుత్, విత్తన సవరణ చట్టాల ద్వారా రైతాంగాన్ని మరింత అప్పుల ఊబిలో ముంచడానికి ప్రయత్నిస్తుందని అన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ఐర్డ ఫైర్ విధానాన్ని ఫిక్స్ టర్మ్ వేతనాన్ని రద్దు చేయాలని పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని కోరారు. కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, నరసింహ, లింగయ్య, రాములు, శ్రావణ్ కుమార్, ఎఫ్ సి ఐ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సుంకర బోయిన వెంకన్న, పాలకూరి సైదులు, మాంద్ర శ్రీనివాస్, బేవరేజెస్ హమాలి వర్కర్స్ యూనియన్ వెంబడి వెంకన్న, కార్యదర్శి వనపర్తి సోములు, నల్లబోతు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన దేవరకొండ డి.ఎస్.పి శ్రీనివాసరావు

### దళితరత్న డా. బుర్రి వెంకన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.ఐ.ఎస్.ఎస్.డి- తెలంగాణ

**దేవరకొండ, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 2026 క్యాలెండర్ ను దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు,దళిత రత్న డా. బుర్రి వెంకన్న చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దల్ క్యాలెండర్ ను నా చేతులమీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందని, మహనీయుల స్ఫూర్తిగా సమాజంలో యువతీ యువకులు సామాజిక సేవలో




ముందుండాలి అన్నారు, అంబేద్కర్ స్థాపించిన సంఘం ద్వారా ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సభ్యులు తలపెడుతున్న సామాజిక కార్యక్రమాలను అభినందించడం జరిగింది, అదేవిధంగా దళితరత్న డా. బుర్రి వెంకన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ 1927 లో మార్చ్ 13న భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వయంగా స్థాపించినఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ క్యాలెండర్ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని, భారత దేశంలో అత్యంత ప్రతిష్టమైన సంఘం కుల మత వర్గాలకు అతీతంగా యువకులు, మహిళలూ, ప్రజల్లో సామాజిక చైతన్యం నింపి వారి సమగ్ర అభివృద్ధికై పాటుపడాలన్న తపనతో ఈ సంఘం ఏర్పరచడం జరిగిందన్నారు. ఈ సంఘం ఏర్పడి 99 ఏళ్లుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు. కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్ తదితర దళ్. సభ్యులు పాల్గొన్నారు

## మిషనరీ గ్రాహం స్టెయిన్స్ ఇద్దరు కుమారులు పిలిఫ్,తిమోతి 26వ వర్ధంతి

### భారతదేశ చరిత్రలోనే అతి క్రూరమైన హెయ చర్య

### బిషప్ దుర్గం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

### మరణాన్ని లెక్కచేయ్యని క్రీస్తు ప్రేమ

### రెవ.జలగం జేమ్స్ సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు

**నల్లగొండ,జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** శాంతినగర్ సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్ ఆధ్వర్యంలో హత సాక్షి గ్రాహం స్టెయిన్ 26 వ వర్ధంతి నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ పాల్గొని పాస్టర్స్ తో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నేడు ఆకాశానికి ఒక నక్షత్రం ఎక్కిన రోజనీ భారతదేశంలో ఇది చీకటి రోజు అని అభివర్ణించారు. గ్రాహం స్టెయిన్ ఆస్ట్రేలియాకు చెందిన గొప్ప మిషనరీ ఆయన 1999 లో తన ఇద్దరు కుమారులతో సహా ఒడిశాలోని మనోహర్పూర్లో దారుణంగా హత్యకు గురయ్యారనీ, జనవరి 23, 1999 న ఆయన తన కుమారులతో (ఫిలిప్, తిమోతి) కలిసి జీపులో ప్రయాణం చేస్తూ రాత్రి వేల మంచు కురుస్తున్న సమయంలో చలికి జీపు ఆపి నిద్రిస్తుండగా దుండగులు నిప్పు పెట్టి జీపు కాల్చిన సంఘటనలో ముగ్గురు హత్యచేయబడి హతసాక్షి కాబడ్డారని,




ఈ సంఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని ఆరోజుల్లో కనీసం మనుషులు ముట్టుకోవడానికి అసహ్యించుకునే కుష్టి రోగుల గాయాలు తుడుస్తూ, కట్లు కడుతూ 35 సంవత్సరాల పాటు వారికి వైద్యం అందించిన గ్రహం స్టెయిన్స్ మిషనరీని అతని పిల్లలను మతం అనే ఉన్మాదం తో కారులో బంధించి సజీవ దహనం చేసి నేటికి 26 సంవత్సరాలని, పేద రోగుల పట్ల మిషనరీ స్టెయిన్స్ చూపిన ప్రేమ ఎంతో ఉన్నతమైనదని కొనియాడారు.

ఆయన కుష్ఠ రోగుల మధ్య ఎంతో గొప్పగా సేవా చేసేవారని మన దేశం లో మనుషులు గాయలతో, పుండ్లతో ఎంతో బాధపడుతుంటే తన హృదయం పరితపించి వారిని హక్కున చేర్చుకొని గాయాలు కడిగి, వారికి ఉచితంగా మందులు ఇచ్చి బాగుచేస్తే ఓర్వలేక మతోన్మాదులు దాన్ని మత ప్రచారం చేస్తున్నాడనే నెపంతో భయంకరంగా హత్య చేశారని ఆయన భార్య కుటుంబం హత్య చేసిన నరరూప రాక్షసుల పై చూపిన క్షమాగుణాన్ని భారతదేశ ప్రజలు ఇప్పటికి గుర్తుంచుకున్నారని గ్రాహం స్టెయిన్ మరణం ఒక విషాదకరమైన సంఘటన కానీ ఆయన మానవతా సేవ ఆయన కుటుంబం చూపిన క్షమాగుణం భారతదేశంలో తరతరాలుగా గుర్తుండిపోతాయని ఆయన భార్య గ్లాడిస్ స్టెయిన్ చంపిన వారిని క్షమించి యేసు క్రీస్తూ ప్రేమను వెల్లడి పరిచారని, ఆమె సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 2005 లో పద్మశ్రీ పురస్కారం అందించి గౌరవించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ కోక యేసురత్నం, పాస్టర్ కొమ్ము హోసన్నా, పాస్టర్ రెడ్డిపల్లి ప్రేమ్ సాగర్, పాల్వాయి అజయ్, కత్తుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో ఆయుష్ ప్రకృతి వైద్య శిబిరం

**నల్లగొండ, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** దీర్ఘకాల వ్యాధుల చికిత్సకు నేచురల్ క్యూర్ ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ యోగాధ్యాయన పరిషత్ ఆయుష్ శాఖ డైరెక్టర్, సెక్రటరీ డాక్టర్ పెరుగు శ్రీకాంత్ బాబు, కొనిజె రోశయ్య నేచర్ క్యూర్ హాస్పిటల్ సూపరింటెండెంట్, క్యాంపు కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. నవీన్ జ్యోతి అన్నారు. గురువారం పెన్షనర్ భవన్ లో మండల శాఖ ఆధ్వర్యంలో, ఆయుష్ ప్రకృతి వైద్య శిబిరం, న్యాచురోపతి, యోగ వైద్యముల ఉచిత వైద్య శిబిరం ఆమె ప్రారంభించి మాట్లాడుతూ.. వయోవృద్ధులలో సాధారణంగా వచ్చే కీళ్ల నొప్పులు జీర్ణ సమస్యలు ఇతర ఆరోగ్య సమస్యలకు ప్రకృతి వైద్యం ఎంతగానో ఉపయోగపడుతుందని, వయోవృద్ధులు యోగాసనాలు ప్రాణాయామాల పట్ల అవగాహన పెంచుకొని ఆహార నియమాలు పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని అన్నారు. ఈ వయోమిత్ర కార్యక్రమము పెద్దల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం వారికి



మానసిక,శారీరక ఉల్లాసాన్ని అందించడం పై దృష్టి పెడుతుందని అన్నారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్లు సుహాసిని, శ్రీవాణి, డాక్టర్లు వెంకటేశ్వర రెడ్డి,రుచిత, జూనియర్ డాక్టర్లు,




డిపిఎం లు కేతన్, కళ్యాణ్, పెన్షనర్స్ సంఘం మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్, జె ల్లా శ్రీశైలం, జల్లా పుల్లయ్య, తాదూరు రమేష్, సిహెచ్ యాదగిరి, నేలపట్ల బాలరాజు, బిక్షం, ఆజాం అలీ, శంకరయ్య, చక్రపాణి, ఎస్ ఆంజనేయులు, రవీందర్, ప్రసాద్, ముత్యాలు, కృష్ణయ్య, ఉమామహేశ్వర్, వెంకటయ్య, వేణుగోపాల్, ఆయుష్, యునాని, ఆయుర్వేదం సిబ్బంది, యోగా ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో జాతీయ ఓటర్ల దినోత్సవం..విద్యార్థినులచే ప్రతిజ్ఞ




**నల్లగొండ,జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, కళాశాల 4 ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. మంజుల మాట్లాడుతూ, ఓటరు ప్రతిజ్ఞ ద్వారా భారత ప్రజాస్వామ్యంపై విశ్వాసం, భయం, లంచం, ఒత్తిడి లేకుండా ఓటు హక్కు వినియోగం, ఎన్నికల ప్రక్రియలో నైతిక విలువలు పాటించడం, లాంటి విషయాలలో అవగాహన పెరుగుతుందని అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ అమృత వసంత విద్యార్థినుల చేత ప్రతిజ్ఞ చేయించి, తద్వారా విద్యార్థినులలో ప్రజాస్వామ్యంలో పౌరుల బాధ్యత, యువ ఓటర్లలో అవగాహన, స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలకు బలాన్నిస్తుంది అని తెలిపారు.

కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సుంకరి రాజారామ్ మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రత, శాంతి కాపాడటం, భారత ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా) స్థాపనైన ఈ రోజున ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువను తెలియజేయడం, యువతను ఓటర్లుగా నమోదు చేయడం, బాధ్యతాయుతమైన ఓటింగ్‌కు ప్రోత్సహించడం గురించి కళాశాల విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రొఫెసర్ అరవింద, డాక్టర్ సాలయ్య, డాక్టర్ రవి, డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ సంధ్య, సునీత, మల్లికార్జున్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పుష్పలత, చైతన్య సుధ, డాక్టర్ దయానంద్ కళాశాల సిబ్బంది శ్రీమతి జ్యోతి, నరసింహ, రమేష్, అహ్మద్, నవీద్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ క్రీడల్లో పాల్గొన్న నల్లగొండ ఎస్సార్ ప్రైమ్ స్కూల్ విద్యార్థి పవన్ కుమార్

**నల్లగొండ,జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న బత్తుల పవన్ కుమార్ అను విద్యార్థి ఈనెల 6 నుండి 10 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని చిత్తోర్ ఘర్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన 69 వ ఎస్ జి ఎఫ్ ఐ జాతీయస్థాయి అండర్ 14 బాల బాలికల హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో పాల్గొన్నట్లు స్కూల్ జోనల్ దోనాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో పాల్గొన్న ప్రశంసా పత్రాన్ని వారి చేతుల మీదుగా పవన్ కుమార్ కి అందజేశారు.



2025 డిసెంబర్ 27 నుండి 29 వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన 69 వ ఎస్ జి ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాల బాలికల హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికై జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ జట్టును ఆరవ స్థానంలో నిలిపినట్లు వారు తెలిపారు.

పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో పాల్గొనడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ రూప, వ్యాయామ ఉపాధ్యాయులు లింగస్వామి, వెంకన్న, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ మేధా స్కూల్‌లో ఘనంగా

# వసంత పంచమి వేడుకలు

### చిన్నారులకు అక్షరాభ్యాసం మరియు స్కూల్ బ్యాగ్ కిట్ల పంపిణీ

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** బాబుల్ రెడ్డి నగర్‌లోని శ్రీ మేధా స్కూల్ ఆవరణలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. విద్యకు అధిదేవత అయిన సరస్వతీ దేవిని పూజిస్తూ, చిన్నారులకు విద్యాబు ద్ధులు ప్రారంభించే పవిత్ర కార్యక్రమమైన “అక్షరా భ్యాసం” నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోమ శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా నూతనంగా పాఠశాలలో చేరుతున్న చిన్నారులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్ కిట్లను






బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ...”వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఎంతో శుభప్రదం. నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణను అందించ డంలో శ్రీ మేధా స్కూల్ ఎల్లప్పుడూ ముందుంటుంది. విద్యార్థులకు ప్రోత్సాహకంగా బ్యాగ్ కిట్లను అందించడం సంతోషంగా ఉంది. తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాలి,” అని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో అనిత ప్రిన్సిపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాంబే కాలనీలో నీటి కష్టాలు తీర్చండి

### - వాటర్ వర్క్స్ జీఎంకు కాలనీవాసుల విన్నపం

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పరపల్లి బాంబే కాలనీలో గత రెండు మూడు సంవత్సరాలుగా నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు జలమండలి (వాటర్ వర్క్స్) జనరల్ మేనేజర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ, గత మూడేళ్లుగా నీటి సరఫరా సరిగ్గా లేక కాలనీవాసులు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సమస్య పరిష్కారం



కాలేదని వారు పేర్కొన్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఇప్పటి నుండే చర్యలు తీసుకోకపోతే తాగునీటి ఎద్దడి మరింత తీవ్ర రూపం దాల్చుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గత 2-3 ఏళ్లుగా నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని, దీనివల్ల ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. సమస్యను సానుకూలంగా విన్న జీఎం, తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నీటి ఎద్దడిని నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు కే గిరిబాబు, ఉదయ్ కిరణ్ రెడ్డి, యాదగిరి, అరవింద్, అకిరా నందన్ మరియు బాంబే కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## అన్న దర్పణ్' పోర్టల్ వాడుక, ఉపయోగాలపై అవగాహన కార్యక్రమం

**నల్లగొండ, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):**
భారత ఆహార సంస్థ కార్యకలాపాల్లో మరింత పారదర్శకత , సమగ్రత పెంపొందించేందుకు గాను సంస్థ ప్రవేశపెట్టిన 'అన్న దర్పణ్' పోర్టల్ వాడుక , ఉపయోగాల గురించి శుక్రవారం నల్గొండ గోదాములో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ నల్గొండ డీఎం సుదీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ సదస్సులో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో గల ఎస్ డబ్ల్యూ సి, పి



డబ్ల్యూ ఎస్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా , డీఎం మాట్లాడుతూ.. సంస్థ కార్యకలాపాలకోసం ప్రస్తుతం ఉన్న డిపో ఆన్లైన్ విధానం, క్వాలిటీ నియంత్రణ విధానం, హెచ్ ఆర్ ఎం ఎస్ వంటి పోర్టళ్ళు అన్నిటినీ కేంద్రీకృతం చేసి ప్రవేశ పెట్టిన నూతన వ్యవస్థే అన్న దర్పణ్ అని అన్నారు.

సంస్థ అధికారి సుకేష్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అన్న దర్పణ్ పోర్టల్ యొక్క లక్ష్యం, ఉద్దేశ్యాలు దాని ద్వారా కలిగే ప్రయోజనాలను సవివరంగా వివరించారు. పారదర్శకత, సమర్థత పెంపొందించడంలో అన్న దర్పణ్ పోర్టల్ ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ (క్యూ సి) బి. విద్యాసాగర్, మేనేజర్ (డిపో కోఆర్డినేషన్) నల్గొండ సుకుమార్ తో పాటు సీనియర్ అధికారులు సతీష, కృష్ణమూర్తి, భవిత్, కాశిరెడ్డి, ధీరజ్, సమన్వయకర్త మేనేజర్ భాస్కర్, సిబ్బంది అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ళపల్లిలో అగ్నిప్రమాద బాధితులకు వట్టి లింగస్వామి భరోసా

**నాంపల్లి, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలోని నేరెళ్లపల్లి గ్రామంలో పొగాకు మహేష్ ఇల్లు విద్యుత్ షాక్ కు గురై పూర్తిగా దగ్గమైన విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వట్టి లింగస్వామి సంఘటన స్థలానికి



చేరుకొని బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు 5000 నగదు వారికి తక్షణ సాయం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా అధికారులు స్పందించి వారికి ఆర్థికంగా చేయూతను అందించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాగర్ల యాదయ్య,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి యాదగిరిరెడ్డి ,వీరమల్ల బిక్షం, బచ్చనబోయిన రాములు, ఉడుత పర్వతాలు, బచ్చనబోయిన సత్తయ్య, గుణబోయిన యాదయ్య, ఎరుకల సత్యనారాయణ, గుణబోయిన రాములు, కర్నాటి లింగస్వామి, కామర్ల బాబు, వీరమల్ల శ్రీనివాసులు, బచ్చనబోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## పిల్లల చదువుకు వసంత పంచమి శుభారంభం

**నాంపల్లి, జనవరి,23(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం చిన్నారుల జీవితంలో తొలి విద్యారంభానికి వసంత పంచమి అత్యంత శుభకరమని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియా పాఠశాలలో మరియు తుమ్మలపల్లి అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ అకిటి ప్రమీల ఆధ్వర్యంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. సందర్భంగా వారు పిల్లలకు పలకలను అందించి అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. సకల విద్య స్వరూపిణి పరాశక్తి జ్ఞానప్రదాయని




సరస్వతి దేవి కృపా కటాక్షాలు విద్యార్థులపై ఉండాలని కోరుకున్నామని తెలిపారు. మండల ప్రజలందరికీ వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశం, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీగాయత్రి కాలేజీలో వసంత పంచమి వేడుకలు

**చౌటుప్పల్, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ లోని శ్రీ గాయత్రీ కళాశాలలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి విద్యాసంస్థల అధినేతలు భీమిడి సుభాష్ రెడ్డి , బందారు మయూరు రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు , అనంతరం కరెస్పాండంట్ శ్రీ భీమిడి సుభాష్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ పండుగ జ్ఞాన ప్రదాయిని అజ్ఞాన తిమిర సంహారిణి అయిన మన చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టినరోజు అని , సరస్వతీ దేవి అనుగ్రహం వలన జ్ఞాన సంపన్నులమై జీవితంలో అన్నింటినీ సాధించవచ్చు అని, హంస పాలను నీళ్లను వేరు చేసినట్లు విద్యార్థులు సమాజంలోని మంచి చెడులను గుర్తించి వేరు చేయాలని చదువు వల్ల జీవితంలో గౌరవం ,మర్యాదలు , ధనము సిద్ధిస్తాయని తెలిపారు. ఆ సరస్వతీ మాత అనుగ్రహం మరియు విద్యార్థుల కృషి వల్ల రాబోయే వార్షిక పరీక్షలు మరియు జాతీయ స్థాయి పరీక్షలు ఐన నీట్ , జె.ఈ.ఈ, ఇంటర్మీడియట్ లలో లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి అని తెలిపారు"

శ్రీ గాయత్రి కళాశాల చైర్మన్ శ్బందారు మయూర్ రెడ్డి మాట్లాడుతూ" చదువుల తల్లి దయవల్ల విద్యార్థినీ విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించాలని జీవితంలో అనుకున్నది సాధించాలని ఉన్నత స్థితికి చేరాలని తెలిపారు మీ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు"

ఈ కార్యక్రమాన్ని ఘనంగా వేద పండితులతో శ్రీ సరస్వతీ మాత పూజా కార్యక్రమాన్ని ఘనంగా

నిర్వహించారు విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు మరియు అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు

ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దయాకర్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు మరియు జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ ఆధ్యాపకులు కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటంకాలు లేకుండా చెరువుగట్టు బ్రహ్మోత్సవాలను జరుపుకోవాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):**
చెరువుగట్టు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చెప్పారు. శుక్రవారం ఆయన నార్కెట్పల్లి మండలం చెరువుగట్టులో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి చెరువు గట్టు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాట్లును పర్యవేక్షించారు. చెరువుగట్టు బ్రహ్మోత్సవాల సందర్భంగా భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, త్రాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కీలక ఏర్పాట్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల నిర్వహణ, తాత్కాలిక షెడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సదుపాయాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అన్నారు.పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, నిరంతర శుభ్రత చర్యలు చేపట్టాలని, త్రాగునీరు సరిపడా ఉండేలా ట్యాంకర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

విద్యుత్ అంతరాయం లేకుండా బ్యాకప్ ఏర్పాట్లు



ఉన్నాయన్నారు. ట్రాఫిక్ జామ్‌లు నివారించేందుకు పార్కింగ్ ప్రాంతాలు, రూట్ మ్యాపింగ్‌ను ముందుగానే సిద్ధం చేసినట్లు చెప్పారు.



బ్రహ్మోత్సవాలు భక్తులందరికీ సుఖశాంతులతో సాగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఉత్సవాలు ముగిసే వరకు ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ అవసరమైనచోట తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డి.ఎస్.పి శివరాంరెడ్డి ,ఆలయ ఈవో మోహన్ బాబు, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు .






## చౌటుప్పల్‌లో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మేకల సతీష్ రెడ్డి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం అహింసతో మాత్రమే కాకుండా సాయుధ పోరాటాల ద్వారానే సాధ్యమైందని, ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య సాధన కోసం పోరాడారని గుర్తు చేశారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ స్వతంత్రంగా పోటీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. 2014లో తెలంగాణలో ఆవిర్భవించిన జనసేన పార్టీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తోందని, పార్టీ విస్తరణలో భాగంగా గ్రామస్థాయి వరకు జనసేనను బలోపేతం చేస్తామని తెలిపారు.

గత గ్రామపంచా యతీ ఎన్నికల్లో 150 స్థానాల్లో పోటీ చేసి 50 స్థానాల్లో విజయం సాధించామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్నిమున్సిపాలిటీల్లో జనసేన పార్టీ పోటీ చేయడానికి ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. చౌటుప్పల్ మున్సి పాలిటీలో అన్ని స్థానాల్లో జనసేన అభ్యర్థులు పోటీ చేయను న్నారని, త్వరలోనే అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని అన్నారు. ఇతర పార్టీల నుంచి అనేక మంది నేతలు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, గ్లాస్ సింబల్‌పై జనసేన అభ్యర్థులు ఎన్నికల్లో బరిలోకి దిగనున్నారని స్పష్టం చేశారు. తెలంగాణలో ఊహించినదానికంటే ఎక్కువగా మున్సిపాలిటీల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పర్నె శివారెడ్డితో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు గోగినేని కృష్ణ తేజ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మునుగోడు నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్ల పార్వతలు యాదవ్, వర్కల వెంకటేష్, మారగోని అశోక్ గౌడ్, సిలివేరు రాజు, చెవిగోని రమేష్ యట వేంకటేష్ బొంగు బదుసా చెరుకు అశోక్ బోదుల గణేష్ వాళ్లేటి రామకృష్ణ పృథ్వీ శరత్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.





## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బొబ్బిళ్ళ మురళి

**చౌటుప్పల్, జనవరి 23 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ లోని 12వ వార్డులకు సంబంధించిన సిరికొండ రాములమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి కిడ్నీ ఫెయిల్యూర్ తో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, 12 వ వార్డు కౌన్సిలర్ ఆశావహి బొబ్బిళ్ళ మురళి గారు శుక్రవారం రాములమ్మ భర్త సిరికొండ నరసింహకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కంచరగుంట్ల శశిధర్ రెడ్డి, అన్నారం బాలయ్య,మాజీ వార్డు సభ్యులు మలిగే యాదయ్య,మొగుధాల మల్లేష్ గౌడ్, బోయ మంకులు, మలిగే నరసింహ, మల్లేష్,బాతరాజు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**